తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :02, సంచిక : 327 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం మార్చి 05, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




## రెండో రోజు ఢిల్లీలో సీఎం రేవంత్

**న్యూఢిల్లీ,మార్చి 04(తెలుగు - వెలుగు):** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.కాగా.. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో వివరాలు 2లో

## పులి పిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

- పాలుపట్టి వాటితో ప్రేమ ప్రకటించిన మోడీ
- వంతారాలో పర్యటించి వివరాలు తెలుసుకున్న ప్రధాని



**జామ్‌నగర్, 04(తెలుగు - వెలుగు):** పులి పిల్లలతో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబం ధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి వివరాలు 2లో



## సెమీస్‌లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం

ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఫైనల్‌కు చేరుకుంది. మంగళవారం ఆస్ట్రేలియాతో జరిగిన ఉత్కంఠభరిత సెమీఫైనల్లో భారత్ నాలుగు వికెట్ల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. బుధవారం సౌతాఫ్రికా న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే సెమీ ఫైనల్ విజేతతో భారత్ ఫైనల్లో తలపడుతుంది. తుది పోరు ఆదివారం జరుగుతుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన టీమిండియా 48.1 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఈ క్రమంలో 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఓటమికి టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. మహ్మద్ షమి, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్‌లు భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు.**ఆదుకున్న కోహ్లి, శ్రేయస్..** ఊరిస్తున్న లక్షంతో బ్యాటింగ్ వివరాలు 2లో




## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

- నోటీసులు జారీ చేసిన సుప్రీం ధర్మాసనం
- విచారణ 25కు వాయిదా

**న్యూఢిల్లీ,మార్చి 04(తెలుగు - వెలుగు):** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమయం తీసుకుంటారో స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని వివరాలు 2లో

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన బోర్డు
- మొత్తం 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- సిసి కెమరాలతో కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ
- నిముషం నిబంధన ఎత్తివేత..5 నిముషాల వరకు అనుమతి



**హైదరాబాద్,మార్చి 04(తెలుగు - వెలుగు):** తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా వివరాలు 2లో

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు.....

- అయిదవ రౌండ్ వరకు ఫలితాలు...
- అంజిరెడ్డి (బీజేపీ) - 38,553
- నరేందర్ రెడ్డి (INC) - 31,411
- ప్రసన్న హరికృష్ణ (BSP) - 26,300
- అయిదవ రౌండ్ పూర్తి అయ్యే వరకు 7,142
-ఓట్ల ముందంజలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి....




## బీజేపీని నమ్మితే అమ్మడు ఖాయం

- ఆదిలాబాద్‌లోని సీసీసీని అమ్మేందుకు సిద్ధపడటం దుర్మార్గం
- నమ్మి ఓట్టేసినందుకు ఇదేనా మీరిచ్చే బహుమతి
- కార్మికుల ఆవేదన, ఆర్థనాదాలు వినిపించడం లేదా : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,మార్చి 04(తెలుగు - వెలుగు):** బీజేపీని నమ్ముకుంటే చివరకు నడీరోడ్డుపై అమ్మేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధ మవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా అంటూ నిలదీశారు. సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్థనాదాలు వినిపించడం లేదా మండిపడ్డారు. ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమేనన్నారు. నిర్మాణ రంగంలో సిమెంటుకున్న డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలా బాద్‌కు వెన్నుపోటు పొడవడమేనని చెప్పారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక వివరాలు 2లో




## రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

- సీఎం సన్నిహితుడు వేంనరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ చేయటానికి ప్రయత్నాలు

**హైదరాబాద్, 04(తెలుగు - వెలుగు):** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకోబోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ చేయడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ ఎన్నిక వెనుక ఉన్న కథను చూస్తే, ఇది కేవలం ఒక ఎమ్మెల్సీ పదవి కోసం జరిగే పోటీ కాదనిపిస్తుంది. కొన్ని దశాబ్దాల క్రితం ప్రారంభమైన స్నేహం, అరెస్టులు, రివెంజ్ ల సమాహారంగా వివరాలు 2లో

## ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

- బలవంతంగా మందులు అంటగడుతున్న ఆస్పత్రులు
- రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, 04(తెలుగు - వెలుగు):** అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సా హకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ ఫార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ.. రోగులను బలవంతం చేయ కుండా ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివరాలు 2లో

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాంకేతికంగా ఇది గమనించాల్సిన విషయమని రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ మాహిస్ జార్జ్‌ల ధర్మాసనం మార్చి 25కి వాయిదా వేసింది.

# స్పీకర్‌కు హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్, 04(తెలుగు - వెలుగు):** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌లేఖ రాశారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు ఇప్పటి వరకు ఎం దుకు సమాధానాలు ఇవ్వలేదని స్పీకర్‌ను హరీశ్‌రావు ప్రశ్ని ంచారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు అసెంబ్లీ బిజినెస్ రూల్స్ 52(10) ప్రకారం.. రాతపూర్వ సమాధానాలు టేబుల్‌పై ఉంచా లని గుర్తు చేశారు. గత అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు ఇప్పటి వరకు సమాధానం రాలేదని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్ర నియో జకవర్గ ప్రయోజనాల కోసం సభలో ప్రశ్నలు అడగడం, సకాల ంలో సమాధానాలు పొందడం సభ్యుల హక్కు అని ఆయన స్పష్ట ం చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానం ఇచ్చే లా అధికారులను ఆదేశించాలని స్పీకర్‌ను హరీశ్‌రావు కోరారు.

# ఎస్ఎల్‌బిసి చర్యల్లో కీలక ముందడుగు

## - సొరంగంలో కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ

**నాగర్ కర్నూల్,మార్చి 04(తెలుగు - వెలుగు):** నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం వద్ద సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. ఇటీవల 14వ కిలోమీటరు వద్ద సొరంగం పైకప్పు ఒక్కసారిగా కూలిన ఘటనలో 8 మంది సిబ్బంది అందులో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్రమా దం జరిగిన 11 రోజులకు టన్నెల్‌లోని కన్వేయర్ బెల్ట్‌ను సాం కేతిక సిబ్బంది పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్ట్ పనిచే స్తుం డటంతో బురద, మట్టి తొలగింపు పనులు వేగవంతం కాను న్నాయి. 200 అడుగులు పేరుకుపోయిన మట్టి, బురద, రాళ్లు, సెగ్మెంట్, టీబీఎం శిథిలాలు ఉండటంతో ఇప్పటి వరకు ఆ 8మ ంది జాడ గుర్తించలేకపోయారు. 6 వేల క్యూబిక్ మీ టర్ల పూడికను తొలగించాల్సి ఉందని అధికారులు అంచనా వేశారు.

# మామునూర్ ఎయిర్‌పోర్ట్.. అధికారులను అడ్డుకున్న రైతులు

**వరంగల్,04(తెలుగు - వెలుగు):** మామునూర్‌లో విమానా శ్రయ నిర్మాణానికి కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇప్పటివరకూ ఎయిర్ పోర్ట్ అథారిటీస్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న భూమితో పాటు.. మరింత భూమిని సేకరించే పనిలో అధికారులు నిమగ్న మయ్యారు. అయితే.. అధికారులు చేపట్టిన భూసేకరణని రైతు లు అడ్డుకున్నారు.నక్కలపల్లి, గుంటురుపల్లి, నల్లకుంట, గాడి పెల్లి గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు నిరసనకు దిగారు. 'జై జవాన్.. జై కిసాన్' అంటూ 200 రైతులు ఆందోళన చేపట్టారు. సర్వేను ఆపేసి వెళ్లిపోవాలి అంటూ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహషీల్దార్ నాగేశ్వర్ రావుతో సహా రెవెన్యూ అధికారులను రైతులు అడ్డుకున్నారు. మార్కెట్ ధరకి తగినట్టు పరిహారం ఇస్తేనే భూములు ఇస్తామని.. తమ ఊరికి వచ్చే రోడ్డుకి ప్రత్యమ్నాయం చూపించాలని వాళ్లు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద ఎత్తున అక్కడ మోహరించారు. ఇక్కడ ధర్నాకు అనుమతి లేదని.. ఆందోళన విరమించాలని రైతులకు సూచించారు. అయినా రైతులు ఆందోళన విరమించలేదు.

# ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

(మొదటి పేజీ తరువాయి)

విఫలమయ్యాయని తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అయితే పిటి షనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగు లకు సూచించిన ఔషధం వేరే పార్మసీలో స్వల్ప ధరకు లభ్య మవుతుంటే.. దానిని తమ పార్మసీలోనే కొనుగోలు చేయా లంటూ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వాటికి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందిం చాయి. క్రమంలో కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధరల నియంత్రణపైనే తాము ఆధారపడతామని ఆయా రాష్ట్రాలు స్పష్టం చేశాయి. అత్యవసర మందులు అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలు నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే ఆసుపత్రిలోనే మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏమి లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది.

# రెండో రోజు ఢిల్లీలో సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది.ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు.ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్‌లతోపాటు అనలాగ్ వాచ్‌లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ని ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. మొత్తం 75 మంది సిబ్బంది.. ఈ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు. విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఈ హెల్ప్‌లైన్ నెంబరు 92402 05555 ను సంప్రదించవచ్చునని బోర్డు కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మార్చి 1వ తేదీ నుంచి మొదటి సంవత్సరం, మార్చి 3వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొనేందుకు వాట్సప్ నెంబర్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# టీచర్ ఎమ్మెల్సీలుగా శ్రీపాల్ రెడ్డి, మల్క కొమురయ్యల గెలుపు

## బిజెపి ఖాతాలో ఒక్కసీటు పడడంతో పార్టీలో జోష్



**హైదరాబాద్,మార్చి 04(తెలుగు - వెలుగు):** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా.. రెండు చోట్ల ఫలితం తేలిపోయింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ల ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్‌టీయూ నేత శ్రీపాల్ రెడ్డి గెలవగా.. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ బలపర్చిన మల్క కొమరయ్య విజయం సాధించారు. ఇక కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎన్నికకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. తుది ఫలితం రావడానికి అర్ధరాత్రి అయ్యే అవకాశం ఉంది. పట్టభద్రులు ఎవరికి పట్టం కట్టారనేది ఉత్కంఠ రేపుతోంది. బ్యాలెట్ పేపర్లు కట్టే సమయంలో కౌంటింగ్ ఏజెంట్లు చూడగా మొదటి ప్రాధాన్యత ఓట్లు బీజేపీ అభ్యర్థికి ఎక్కువ పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు అంజిరెడ్డికి ఎక్కువ పడ్డాయని, ఆ తర్వాత స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉంటారని, మూడో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఉండే అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది. తొలి ప్రాధాన్యత ఓటులో ఏ అభ్యర్థి కోటా ఓట్లు సాధించే అవకాశం లేదని, ఈక్రమంలో రెండో ప్రాధాన్యత ఓటు కీలకం కానుందనే చర్చ జరుగుతోంది.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. పోలింగ్ పూర్తైన తర్వాత బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గెలుస్తారని చాలామంది అంచనా వేశారు. బ్యాలెట్ బాక్సులు తెరిచిచూస్తే మాత్రం ప్రసన్న హరికృష్ణ మూడో స్థానానికి పరిమితమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించి మొదటి ప్రాధాన్యత ఓట్లు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి పడినట్లు తెలుస్తోంది. కరీంనగర్‌లో ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారికి విజయవకాశాలు ఎక్కువుగా ఉండే ఛాన్స్ ఉంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సమయానికి ప్రసన్న హరికృష్ణ మూడోస్థానంలో ఉంటే.. ఆయన ఎలిమినేషన్ ద్వారానే విజేత తేలే అవకాశం ఉంటుంది. అలా కాకుండా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో ఎవరైనా రెండు, మూడు స్థానాల్లో ఉంటే మూడో స్థానంలో ఉన్న అభ్యర్థి ఎలిమినేషన్ ద్వారా విజేత తేలే అవకాశం ఉంటుంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య పోటీ ఉంటుందని భావించారు. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి గణనీయంగా ఓట్లు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ మూడో స్థానంలో ఉండవచ్చనే అంచనాలు వెలువడ్డాయి. కానీ ఎవరూ ఊహించని విధంగా బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీఉందని ఈ ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరైనా గలియే అవకాశాలు ఉన్నట్లు తెలిస్తోంది.

# 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



**హైదరాబాద్,మార్చి 04(తెలుగు - వెలుగు):** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 6వ తేదీన జరుగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండో దశ సమగ్ర కులగణనకు మంత్రిమండలి ఆమోదించనున్నట్టుగా సమాచారం. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమి షన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్ ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది.బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరపాలి, బడ్జెట్ సమావేశాల్లో ఏయే బిల్లులు ప్రవేశపెట్టాలా అన్న విషయంపై ఈ కేబినెట్‌లో స్పష్టత రానుంది. వీటితో పాటు ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధానితో సమావేశం, ఎపితో ఉన్న నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అదే విధంగా ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు లబ్ధి చేకూరేలా మరిన్ని కొత్త పథకాలు తీసుకు రానున్నట్టు గా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆయా పథకాలపై కూడా ఈ భేటీలో చర్చించనున్నట్టుగా సమాచారం.

# సెమీస్‌లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన టీమిండియాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ మరోసారి నిరాశ పరిచాడు. గిల్8 పరుగుల మాత్రమే చేసి ఔటయ్యాడు. కెప్టెన్ రోహిత్ శర్మ 3 ఫోర్లు, ఒక సిక్స్‌తో 28 పరుగులు చేశాడు. దీంతో భారత్ 43 పరుగులకే ఓపెనర్ల వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్‌లు తమపై వేసుకున్నారు. ఇద్దరు ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును ముందుకు తీసుకెళ్లారు. భారీ షాట్ల జోలికి వెళ్లకుండా సింగిల్స్‌తో స్కోరును నడిపించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ 45 పరుగులు చేసి ఔటయ్యాడు. తర్వాత వచ్చిన అక్షర్ పటేల్ కూడా కోహ్లికి సహకారం అందించాడు. అక్షర్ 27 పరుగులు చేశాడు.మరోవైపు అద్భుత ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లి 98 బంతుల్లో ఐదు ఫోర్లతో 84 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత కెఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య అద్భుత బ్యాటింగ్‌తో జట్టును గెలుపు బాటలో నడిపించారు. రాహుల్ రెండు ఫోర్లు, 2 సిక్సర్లతో 42 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. చెలరేగిఆడిన హార్దిక్ 3 సిక్సర్లు, ఒక ఫోర్‌తో 28 పరుగులు సాధించాడు. దీంతో భారత్ మిగిలిన లాంఛనాన్ని పూర్తి చేసింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో భారత బౌలర్లు సఫలమయ్యారు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన స్టీవ్ స్మిత్ 73 పరుగులు చేశాడు. అలెక్స్ కెరీ 61 పరుగులతో తనవంతు పాత్ర పోషించాడు. ట్రావిస్ హెడ్ 39 పరుగుల చేశాడు. మిగతావారు నిరాశ పరిచారు. భారత బౌలర్లలో షమి మూడు, జడేజా, వరుణ్ రెండేసి వికెట్లను పడగొట్టారు.

# బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

మానద న్నారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభు త్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం.. సంస్థ పరిరక్షణ కోసం ఎంత వరకైనా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించి వాటిని ఆదుకోవాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తున్నది. అస్మదీయులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూ ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తున్నది. కార్పొరేట్‌కు అప్పగించే పనుల్లో భాగంగా ఆదిలాబాద్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని ప్రభుత్వం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూతబడిన సీసీఐ యంత్ర సామగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్నతో పాటు ఇతర బీఆర్ఎస్ నేతలు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేలను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారు. కానీ, మోదీ సర్కారు స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా వేలాది మంది ఉపాధిని పట్టించుకోకుండా, స్థానికుల మనోభావాలను లెక్కచేయకుండా పరిశ్రమను కేంద్రం ప్రభుత్వం విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని మోదీ సర్కారు ఈ పరిశ్రమను అమ్మేందుకు మూడేండ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్నది. మొదటిసారి స్క్రాప్ ఈ-వేలంలో భాగంగా 2022 మే 5న ఆన్‌లైన్‌లో బిడ్లను ఆహ్వానించింది. కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా బీజేపీ మినహా అన్ని పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఆందోళనలు చేపట్టారు. దీంతో అప్పట్లో వేలం ప్రక్రియ నిలిచిపోయింది. మరోసారి ఈ టెండర్లను కేంద్రం పిలిచింది. ఈ నెల 7 నుంచి టెండర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకోవచ్చని సూచించింది. మూతబడిన ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమలో 71 పరికరాలకు సంబంధించి వేలం ప్రారంభ ధర రూ.43.30 కోట్లు ఉంటుందని అధికారులు తెలియజేశారు. దీంతో జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తోంది. 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో 'ఓటుకు నోటు' కేసు సంచలనం సృష్టించింది. అప్పుడు రేవంత్ రెడ్డి తెలుగు దేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా ఉండగా, వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేశారు. ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడం జరిగిందనే ఆరోపణలతో కేసు నమోదైంది. ఆ ఘటనలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు. వేం నరేందర్ రెడ్డి రాజకీయంగా వెనుకబడ్డారు. అయితే, రాజకీయ సమీకరణాలు మారిన తర్వాత రేవంత్ కాంగ్రెస్‌లో చేరగా, వేం నరేందర్ రెడ్డి కూడా అదే బాటలో నడిచారు. అప్పటి నుంచి వేం నరేందర్ రెడ్డి - రేవంత్ రెడ్డికి నీడలా ఉండి ఆయన్ని అనుసరించారు. ఆ తర్వాత మారిన పరిణామాలతో కాంగ్రెస్ లో చేరిన రేవంత్ వెంటే వేం కూడా చేరారు. అప్పటి నుండి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పుడు ముఖ్యమంత్రి ఈ కాలంలో మొత్తం రేవంత్ వెంటే నీడై నడిచారు వేం నరేందర్ రెడ్డి. కనీసం ఎమ్మెల్యే టిక్కెట్ కూడా అడగకుండా ఎన్నికలను దగ్గరుండి రేవంత్ యాక్షన్‌ను ప్లాన్ చేశారు. ఇక ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో ఇప్పుడు అందరి చూపు వేం వైపు మళ్లింది. అయితే తాజాగా తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎసకు వెళ్లే అవకాశముండగా, నాలుగింట్లో కాంగ్రెస్ పార్టీ పాగా వేయనుంది. దీంతో ఇప్పుడు స్నేహం కోసం అనే మాట మళ్లీ వినిపిస్తుంది. 5 ఎమ్మెల్సీలలో నాలుగు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీకి రానున్నాయి. దీంతో ఇప్పుడు ఒక ఎమ్మెల్సీని వేం నరేందర్ రెడ్డికి ఇవ్వడం పక్కా అనే ప్రచారం జరుగుతుంది. వేం నరేందర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి పెద్దల సభకు పంపడం ఖాయంగా కనిపిస్తోంది.

# పులి పిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. మంగళవారం జామ్‌నగర్‌లోని వం తారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసు పత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య సౌక ర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్టీ, ఇంటర్నల్ మెడి సిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపె ద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రా ణులను సంరక్షిస్తు న్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అండ: నగేష్ శేట్కర్



**తెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు నగేష్ షట్కార్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన దాసరి సాయమ్మ ఇటీవల బ్రెయిన్ ట్యూమర్ తో మరణించడంతో హాస్పటల్ సిబ్బందితో మాట్లాడి మూడు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించారు. అయిన వెంటనే పిసిసి సభ్యుడు కర్నే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, ఆర్యన్ సంతోష్, భాను గౌడ్, జహంగీర్, తదితరులున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 4:** శంకరంపేట మండలం వీరోజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.. ఎంఈఓ అభిలాష్ హెచ్ఎంగా పవన్ చారి ఉపాధ్యాయులుగా సంగీత.. గౌతమి.. గంగోత్రి.. దీక్ష.. మహాలక్ష్మి.. మేఘమాల.. వైష్ణవి.. అంజలి.. ఆనంద ..పల్లవి.. శ్రీజ.. సౌందర్య.. మహేందర్.. సంగమేశ్వర్.. చరణ్ బాబు లు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.. స్వయం పరిపాలన దినోత్సవం లో ఉపాధ్యాయులుగా మారి ప్రతిభతో పాటలు బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణమూర్తి.. ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్.. శ్యామల.. పాండురంగం.. కిషోర్.. అనూష లు అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డి ఘన విజయం అభినందనీయం

**- కొమ్మినేపల్లి పాఠశాలలో నిర్వహించిన శ్రీపాల్ రెడ్డి విజయోత్సవ సభలో కామేపల్లి మండల పిఆర్‌టియు అధ్యక్షులు పి.రాములు**



**తెలుగు వెలుగు,కామేపల్లి :** ఖమ్మం,నల్గొండ,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ఘన విజయం అభినందనీయమని కామేపల్లి మండల పి ఆర్ టి యు అధ్యక్షులు పి.రాములు అన్నారు. మంగళవారం కామేపల్లి మండలంకొమ్మినేపల్లి హైస్కూల్లో నిర్వహించిన శ్రీపాల్ రెడ్డి విజయోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పి ఆర్ టి యు ఎల్లవేళలా ప్రతి ఉపాధ్యాయుడికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి టి.వెంకన్న,మండల అసోసియేషన్ అధ్యక్షులు మురలీధర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బాలాజీ,జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్,గౌరవ అధ్యక్షులు జైభ, మండల కార్యదర్శిలు పవన్, మున్నా,మండల మహిళా కార్యదర్శి మాలిక,కుసుమ కుమారి,వనిత,సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దాపూర్ పాఠశాలలోఎస్బిఐ బ్యాంకు వారు కంప్యూటర్ ల్యాబ్నీ ప్రారంభించిన ఎస్బిఐ మేనేజర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** తేది 04.03.2025 మంగళవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దాపూర్ లో సదాశివపేట ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీ నాగేందర్ చేత కంప్యూటర్ ల్యాబ్ ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ఎస్బిఐ మేనేజర్ మా పాఠశాలకు కంప్యూటర్లను అందించడము చాలా హర్షించదగ్గ విషయమని, అందుకు సహకరించిన మేనేజర్ మా పాఠశాల విద్యార్థినీ,విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సదాశివపేట ఎస్బిఐ బ్రాంచి మేనేజర్ నాగేందర్ మాట్లాడుతూ నేడు ప్రపంచంలోని ప్రతి రంగంలో కంప్యూటర్లు ప్రత్యేక పాత్రను పోషిస్తున్నాయని, ప్రతి విద్యార్థి కంప్యూటర్ లోని మెలుకువలను నేర్చుకొని తమ ఉజ్వల భవిష్యత్తుని నిర్మించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్బిఐ బ్యాంకులో విద్యార్థులకు మాత్రమే కల్పించే " పెహలీ కదమ్ " మరియు " పెహలీ ఉడాన్ " పథకాల గురించి వివరించి ప్రతి విద్యార్థి సేవింగ్ అకౌంట్ ని కలిగి ఉండాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. కృష్ణయ్య గారు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గొట్టముక్కుల గ్రామ అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచారం..







**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 4:** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో ని గొట్టిముక్కుల గ్రామ శివారులో చిరుత పులి సంచారం స్థానికులను భయాందోళనకు గురిచేస్తుంది. గ్రామ అటవీ శివారు ప్రాంతంలో రైతు గౌస్ పొలం అడివికి అనుకొని ఉంది రైతు అతని పొల్లం వద్ద కట్టేసిన పాడిదుడను రాత్రి చిరుత పులి దాడి చేసి చంపింది. దీంతో రైతు గౌస్ శంకరంపేట అటవీ అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఫారెస్ట్ అధికారులు వికాస్, రేంజ్ ఆఫీసర్ రమేష్ ఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన దూడ కాలేబారాలను,చిరుత పాదాలను దూడపై చిరుత పులి గోటీముద్రలు గుర్తించి ఇది చిరుత దాడేనని నిర్ధారించారు. ప్రతినిధి అటవీ అధికారులను వివరణ కోరగా గతంలో కూడా రేగౌడ్, గొట్టిముక్కుల, తిమ్మాపూర్ అటవీ శివారులో చిరుత పులి తిరగడం జరిగిందని మరి కొంత కాలంగా రైతుల పశువుల పై ఎలాంటి దాడులు జరగలేదని ఆయన తెలిపారు. రాత్రిపూట రైతులు పంట పొలాల వద్దకు ఒంటరిగా వెళ్లవద్దని ఇద్దరు ముగ్గురు కలిసి వెళ్లాలని చేతిలో కర్ర పట్టుకొని వెళితే పులి భయపడి అక్కడి నుండి వెళ్ళిపోతుందని. దయచేసి ఇక్కడి రైతులు భయానికి గురై పంట పొలానికి కరెంటు కంచాలు పెట్టవద్దని కరెంటు కంచల వల్ల ప్రజలకు హాని కలుగుతుందని హెచ్చరించారు త్వరలోనే పులిని పట్టుకుంటామని రైతుల ధైర్యంగా ఉండాలని సూచించారు

# చిరస్మరణీయుడు రాంరెడ్డి వెంకటరెడ్డి

**● జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటు పడిన మహనీయుడు వెంకటరెడ్డి ● తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర"రాంరెడ్డి" ● కొత్తలింగాలలో నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి వెంకటరెడ్డి వర్ధంతి వేడుకలలో యంపి పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి**



**తెలుగు వెలుగు న్యూస్, కామేపల్లి :** తెలుగు ప్రజల గుండెల్లో చేరుగని ముద్ర కీర్తి శేషులు,ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి వెంకట్ రెడ్డి ది అని ఎంపీ పోరిక బలరాం నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొత్తలింగాలలో నిర్వహించిన రాంరెడ్డి వెంకట్ రెడ్డి 9వ వర్ధంతి వేడుకలలో వారు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటుపడిన మహానీయుడు వెంకటరెడ్డి అన్నారు.రాంరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రావు,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత రాంరెడ్డి చరణ్ రెడ్డి,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,పార్టీ ఉపాధ్యక్షులు రెడబోత్ గోపిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు దమ్మలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,కామేపల్లి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గుజ్జర్లపూడి రాంబాబు,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దేవేండ్ల రామకృష్ణ,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ భావ్ సింగ్,చల్లా మల్లయ్య,చల్లా నాగేశ్వరరావు,చామంతుల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఎంఎల్ కాలనీ క్వార్టర్స్‌లో పిచ్చిమొక్కల తొలగింపు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మున్సిపల్ పరిధిలోని 9వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జి మఠం వీరన్న స్వామి.మంగళవారం నాడు పి ఎస్ ఎం ఎల్ కాలనీలోని క్వార్టర్స్ లో వార్డు ప్రజల కోరిక మేరకు 9వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి మఠం వీరన్న స్వామి రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి పాములు విష పురుగులు తమ ఇండ్లలోకి వస్తున్నాయని తమ సమస్యను ప్రజలు మఠం వీరన్న స్వామి దృష్టికి తీసుకురాగా వీరన్న వెంటనే స్పందించి ట్రాక్టర్ ద్వారా చెట్లను మరియు పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా పిఎస్ఎమ్ ఎల్ కాలనీ కాంగ్రెస్ ఇంచార్జ్ మఠం వీరన్న స్వామి మాట్లాడుతూ తమ వార్డు ప్రజలు కాలానికి సంబంధించిన ఎలాంటి సమస్యలైనా తీర్చడంలో ముందు ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బండి రాజు, శేఖర్, వీరిశెట్టి, రవీందర్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ శైవ క్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మెదక్ పార్లమెంట్ సభ్యులు



**చేర్యాల :(తెలుగు -వెలుగు ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి ని మంగళవారం 04/03/2025 రోజున దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో జనగామ, సిద్దిపేట జిల్లాల బీజేపీ అధ్యక్షులు సౌడ రమేష్ గారు, బైరి శంకర్ గారు, సిద్దిపేట జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ గారు, జనగాం అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి గారు ,కొమురవెల్లి మండల బీజేపీ అధ్యక్షులు నాగరాజు గారు, చేర్యాల రూరల్ మండలం అధ్యక్షులు సంజీవులు గారు,నాయకులు శశిధర్ రెడ్డి, తోకల ఉమారాణి,కుర్రారం బాలనర్సయ్య, కర్క తిరుపతి రెడ్డి మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కొండపోచమ్మ దేవాలయం ను దర్శించుకొని అక్కడే భోజనం చేసి తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ కు వెళ్ళినారు.

# బీజేపీ నాయకుల సంబరాలు...





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 4:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్య మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలుపొంది చరిత్ర సృష్టించారని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపును పురస్కరించుకుని నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండో ప్రాధాన్యత మూడో ప్రాధాన్యత ఓటు లెక్కించిన తర్వాతనే స్పష్టత వచ్చేదని కానీ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్య నీ భారీ మెజారిటీ తో గెలిపించిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘం అయినటువంటి తపస్ కార్యకర్తలు ఉపాధ్యాయ సోదరుల కు మల్కా కొమరయ్య గెలుపుకు కృషి చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండల శ్రావణ్.. బుగుడాల కృష్ణ.. సుకుమార్ ..సురేష్ రాజు పటేల్.. నార్సింగ్.. కృష్ణ ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

**● చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**● కామేపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్ర ప్రారంభంలో తహసిల్దార్ సిహెచ్.సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్**



**తెలుగు వెలుగు,కామేపల్లి :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రంను ఏర్పాటు చేసినట్లు కామేపల్లి తహసిల్దార్ సిహెచ్.సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్ అన్నారు. మంగళవారం కామేపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద కామేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహారావు సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను వారు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివేంద్రం కేంద్రంను పంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేయడం పట్ల వారు అభినందించి ప్రశంసించారు. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవికాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో స్వచ్ఛమైన నీటిని అందించనున్నట్లు తెలిపారు.ప్రజలు చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి,ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ టి.నరేందర్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బి.సక్రు,బి. విజయ,కామేపల్లి ఏవో బి.తారా దేవి,ఈజీఎస్ ఏపీఓ శ్రీరాణి, ఏఈఓ బి.శ్రీ కన్య,ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల సిబ్బంది ఎస్.వీరభద్రం,అనీల్ కుమార్, కన్నమాల శ్రీనివాసరావు, రమేష్,ఉపేందర్,మదన్,భావ్ సింగ్,సారయ్య,యం.రవి,శీల పాక శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిపై మమకారం.. సేవల్లో"ఆదర్శం"..!

● పేదల ఆరోగ్యానికి కొండంత భరోసా కల్పిస్తున్న కామేపల్లి డాక్టర్ నెల్లూరి చందన ● ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ చందన సేవలు అభినందనీయం ● వైద్య సిబ్బంది పల్లెల్లో సైతం ప్రత్యేక వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రశంసనీయం ● వైద్యశాలలో వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందజేస్తూ ప్రజల మన్ననలు పొందడం స్ఫూర్తిదాయకం ● కామేపల్లి ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న మెరుగైన వైద్య సేవలు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నకామేపల్లి మండల ప్రజలు,ప్రజా ప్రతినిధులు





**తెలుగు వెలుగు,కామేపల్లి :** ఏజెన్సీ మండలమైన కామేపల్లి ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు డాక్టర్ నెల్లూరి చందన. పేదల ఆరోగ్యానికి కొండంత భరోసా కల్పిస్తూ వైద్యశాలలో రోగులకు వైద్య పరీక్షలతో పాటు నాణ్యమైన వైద్య సేవలు,మందులను సైతం అందించడం అభినందనీయం. విధి నిర్వహణలో విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవడం ప్రశంసనీయం.పల్లెల్లో సైతం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందడం స్ఫూర్తిదాయకం.మద్దులపల్లి పంచాయతీ పరిధిలోని అడవి ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులకు సైతం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి వైద్య సేవలుతో పాటు మందులను అందజేసి అండగా నిలుస్తున్నారు. డాక్టర్ చందన,సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్య సేవలు పట్ల కామేపల్లి మండల ప్రజలు,ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేయడం విశేషం.

## ఎమ్మెల్యేతోపాటు కార్పొరేటర్లు ముఖ్యమంత్రిపై చేస్తున్న చౌకబారు ఆరోపణలు మానుకోవాలి: కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్ల సైతం ముఖ్యమంత్రి పైన రాష్ట్ర ప్రభుత్వం పైన స్థాయికి మించి ఆరోపణలు చేస్తున్నారని ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హితవు పలికారు. కూకట్పల్లి నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం జరగడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెరాస నాయకులు, స్థానిక శాసనసభ్యుడు చేస్తున్న విమర్శలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టిగా తిప్పికొట్టారు. తెరాస ప్రజా ప్రతినిధులు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , పట్లోళ్లనాగిరెడ్డి, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ,ఏఐసిసి ప్రోటోకాల్ ప్రతినిధి సూరజ్ తివారి, డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్, తదితరులు మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు గత తెరాస ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎన్నికల ముందు 90 శాతం అభివృద్ధి చేశామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు ఉదయం పార్కులు స్మశానాలు తిరిగి వాటిని అభివృద్ధి చేయాలని చెప్పడం తమ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఏమీ చేయలేదని చెప్పడమే అవుతుందన్నారు. ఉదయం గంట పాటు మాత్రమే నియోజకవర్గ పరిధిలోని ప్రజలకి అందుబాటులో ఉండే ఎమ్మెల్యే తాను చేసిన అభివృద్ధి ఏమి లేకపోవడంతో ఇప్పుడు నిద్రలేచి అది చేయండి ఇది చేయండి అంటూ మీడియా ముందుకు వచ్చి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్ల సైతం ముఖ్యమంత్రి పైన రాష్ట్ర ప్రభుత్వం పైన స్థాయికి మించి ఆరోపణలు చేస్తున్నారని ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అభివృద్ధి ఏదైనా జరిగింది అంటే అది కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలో తెరాసకు చెందిన ఓ కార్పొరేటర్ శవాలమీద పేలాలు ఏరుకుతిన్నట్టు బాల నగర్ లో ఓ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మరణిస్తే అతని కుటుంబానికి ఇచ్చిన ఏడు లక్షల రూపాయల చెక్కును ఇవ్వకుండా చాన్నాళ్లు సతాయించాడని పోలీసుల జోక్యం చేసుకుంటే కానీ చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు ఇవ్వలేదని విమర్శించారు. 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధి కేవలం సంవత్సరంలో చేయలేదని శాసనసభ్యుడు విమర్శించడ%శీ% పై కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. నాళాలు చెరువులు కుంటలు స్మశాన వాటిక స్థలాలు కబ్జా చేసిన టిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం తగదన్నారు. 10 సంవత్సరాల్లో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని దోచేసిన తెరాస నాయకులు ఇప్పుడు అభివృద్ధి అని అరవడం విచిత్రంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మధు ,హమీద్ భాయ్, నవాబ్ ,అజాజ్ ,క్రాంతి, టైగర్ యాదగిరి, నరేందర్ ,రాజ్ కుమార్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న బండి రమేష్ ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్లోని నియోజకవర్గం ఇంచార్జ్ సీనియర్ నాయకుల సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడీలకు పెరిగిన వేతనాలు అందించాలి

● ఏడాదిగా అందని వేతనాలు ● ఆందోళనలో మినీ అంగన్వాడీలు ● ఆందోళనకు సిద్ధమవుతున్న పదోన్నతి పొందిన మినీ అంగన్వాడీ టీచర్లు ● తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (సిఐటియు) యూనియన్ జిల్లా నేత డి.పాపారాణి



**తెలుగు వెలుగు,కామేపల్లి :** పదోన్నతి పొందిన మినీ అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం వెంటనే పెరిగిన వేతనాలను అందించి ఆదుకోవాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా నేత దుగ్గి పాపారాణి కోరారు.మంగళవారం ఆమె కామేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ పదోన్నతి పొందినమినీ అంగన్వాడీ టీచర్లకు గత 12 నెలలుగా పెరిగిన వేతనాలను ప్రభుత్వం అందించడం లేదని అన్నారు.కేవలం సిబ్బందికి పాత మినీ అంగన్వాడీ టీచర్ల జీతాలు చేస్తున్నారే తప్ప పెరిగిన వేతనాలు అందించడం లేదని ఆరోపించారు.దీంతో టీచర్లు పలు అవస్థలకు గురవుతున్నట్లు తెలిపారు.పలు మార్లు సంబంధిత రాష్ట్ర,జిల్లా ఉన్నత అధికారులకు పెరిగిన వేతనాలు అందించాలని విన్నవించిన ఫలితం లేకపోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మినీ అంగన్వాడీ టీచర్లకు సంవత్సరం పెండింగ్ వేతనాలను అందించి ఆదుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో బ్రతుకుతున్న చిరు వ్యాపారులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయడం బాధాకరం: కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** స్వయం ఉపాధితో బ్రతుకుతున్న చిరు వ్యాపారులను, ఇసుక వ్యాపారులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయడం బాధాకర మనీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు.చేసుకోవడంపైఈ రోజు కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని పర్వతనగర్ తదితర ప్రాంతాల్లో ఇసుక వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావుని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇసుక వ్యాపారులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తాము ఇసుక వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఏ నాడు కూడా ఎవరూ కూడా మమ్మల్ని ఇబ్బంది పెట్టలేదని ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించిందని పోలీసులు రెవెన్యూ అధికారులు వచ్చి మా వాహనాలను ఇసుక కుప్పలను సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా వేలాది రూపాయలు ఫైన్ విధిస్తున్నారని కృష్ణారావు దృష్టికి తెచ్చారు. ఇసుక వ్యాపారుల ఆవేదనను అర్థం చేసుకున్న ఏమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ లకు లేక రాసి కేసులు నమోదు చేసి ఇబ్బందులు పెట్టొద్దని ప్రభుత్వ ఆదేశాలపై ముందుగా ప్రజలకు చిరు వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వయం ఉపాధితో బ్రతుకుతున్న ప్రజలను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక వ్యాపారులను తాను ఆదుకొని అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## బాలానగర్లో ఘనంగా సంకట హర గణపతి సహిత విజయ దుర్గ ధ్వజస్తంభ ప్రతిష్టాపన...

● ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నేత బండి రమేష్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలనగర్ చెరబండ రాజు కాలనీలో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సంకట హర గణపతి సహిత విజయ దుర్గ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ గుడి కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, కుక్కల రమేష్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, రాజేందర్, ఆకుల నరేందర్ ,కిట్టు, అనిల్, అస్లాం, అజాజ్, స్థానిక మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.





## సదాశివపేటలో నూతనంగా రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ కి సంబంధించిన శాఖను ప్రారంభించడం జరిగింది

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో నూతనంగా రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ కి సంబంధించిన శాఖను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్టిక్ గవర్నర్ శరత్ చౌదరి , నామినేటెడ్ గవర్నర్ ఉదయ్ పిళ్ళై , మొయినాబాద్ లేక్ డిస్టిక్ అధ్యక్షులు చిరంజీవి సలుజ, కార్యదర్శి డింపుల్ అగర్వాల్ , సలహాదారు రాజశేఖర్ ఓడెల పాల్గొన్నారు. సదాశివపేట రోటరీ క్లబ్ శాఖకి అధ్యక్షుడిగా ప్రభువు గుప్తా ఓదెల తో కార్యదర్శిగా బుస అశోక్ గారితో, సహాయ కార్యదర్శిగా ప్రవీణ్, మెంబర్షిప్ డైరెక్టర్స్ గా చీల మల్లన్న , దిడ్డిగె వినోద్, డాక్టర్ మామిడి చంద్రశేఖర్, మఠం రాజన్న, కోశాధికారిగా ముద్ర వేణు, సభ్యులుగా ముద్ర రాజ్ కుమారి, అన్నపూర్ణ చిలుకూరి నరేందర్, డాక్టర్ రామకృష్ణారెడ్డి, తంగడపల్లి లక్ష్మణ్, కృపాకరపురం, ఎర్రోళ్ల నాగరాజుగౌడ్, నిజాంపురం అశోక్, కనక ప్రవీణ్, విష్ణువర్ధన్ రెడ్డి, బలరాం రాజు, చంద్రిక రవీందర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ చౌదరి గారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సమాజం కోసం రకరకాల సేవలు చేస్తున్న రోటరీ క్లబ్ శాఖ సదాశివపేటలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని, దీనికోసం సహకరించిన ఇక్కడి వాస్తవిలు రాజశేఖర్ ఓదెల గారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ సలహాదారు రాజశేఖర్ ఓదెల మాట్లాడుతూ సమాజం లోని అన్ని వర్గాలకు అవసరమైన ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహించడంలో రోటరీ క్లబ్ ముందుంటుందని, గతంలో రవీంద్ర మాడల్ స్కూల్లో పలు కార్యక్రమాలు నిర్వహించామని, సరస్వతీ శిశు మందిర్ స్కూల్లో మరుగుదొడ్లు నిర్మించామని, రకరకాల హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు. నూతనంగా సదాశివపేట శాఖకి అధ్యక్షులుగా నియమితులైన ప్రభు గుప్తా ఓదెల గారు మాట్లాడుతూ సొంత ఊరిలో రకరకాల సేవా కార్యక్రమాలు వ్యక్తి గతంగా నిర్వహిస్తూనే ఉన్నాము, కానీ ఇలా ఒక పెద్ద క్లబ్ ద్వారా కార్యక్రమాలు చేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది అని, రాబోవు కాలంలో సదాశివపేట క్లబ్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలోనే ఒక గొప్ప క్లబ్ గా గుర్తింపు తీసుకువస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శాంతియుత వాతావరణంలో జాతర నిర్వహించాలి

- ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి



**తెలుగు వెలుగు కామేపల్లి :** ఈనెల 8 నుండి నిర్వహించనున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి అన్నారు.కామేపల్లి మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామంలో కామేపల్లి పోలీస్ స్టేషన్ నందు మంగళవారం పండితాపురం గ్రామానికి చెందిన రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ వేడుకలు రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా నిర్వహించాలని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఘర్షణలకు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2000 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు వివిధ కేసుల్లో ఉన్న వ్యక్తులు చిన్న అలజడి సృష్టించిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్సై సాయికుమార్, పోలీస్ సిబ్బంది,పండితాపురం గ్రామానికి చెందిన రాజకీయ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులు తప్పకుండా హాజరు...

**కాటారం:** రేపు చిన్న కాళేశ్వరం కాలువ సర్వే గురించి ఆ ప్రాంతంలో భూములను సర్వే చేయడం జరుగుతుంది. కాబట్టి ఆ ఏరియాలో భూములున్న వారు తప్పకుండా ఉండవల్సిందిగ అదికారులు తెలియజేశారు. చిన్న కాళేశ్వరం కాలువలో పోయినటువంటి భూమిలో జెండాలు పాతడం జరుగుతోంది. కావున భూమి రైతులు అందుబాటులో ఉండవలెను అని సంబంధిత అదికారులు తెలియజేశారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం,
05 మార్చి 2025





## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**మంథని:** పెద్దపల్లి జిల్లాలో బుధవారం మార్చి 5వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉద యం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించ నున్నట్లు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థు లు సు మారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మందిలో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజర వుతార న్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరి ంటెండెంట్,డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగి ందని ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రం లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడి య ట్ నోడల్అధికారికల్పనమంగళవారంఒకప్రకటనలో తెలిపారు.

## మల్క కొమురయ్య విజయం పట్ల హర్షం వ్యక్తం

### - మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 04:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంపీ ఈటల రాజేందర్. అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమరయ్య ఘనవిజయం సాధించిన సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు. తెలిపారు ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం మా ప్రయత్నం కొనసాగిస్తాం. అని ఈటల రాజేందర్ అన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లీకై నీరు వృధా... పట్టించుకోని అధికారులు..



**పెద్దపల్లి:** వేసవి కాలంలో త్రాగునీరు సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే. .పెద్దపల్లి పట్ట ణంలోని 30 వార్డ్ మొగల్ పూర లో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకైంది.ప్రతి రోజు నీరు వృధాగా పారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని,వార్డ్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీరు వృథా అవుతున్న త్రాగునీటి పై అధికారులు దృష్టి పెట్టడంలో కరువయ్యారని ఆరోపిస్తున్నారు.త్రాగునీరు పై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని,పైప్ లీకేజ్ మరమ్మతులు చేపించి త్రాగునీరు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## గుర్తు తెలియని మృత దేహం లభ్యం...

**పెద్దపల్లి:** శనివారం పెద్దపల్లి రైల్వే స్టేషన్ వద్ద అచేతన స్థితిలో ఉన్న సుమారు (50-55) వయస్సుగల ఇట్టి మగ వ్యక్తిని 108 అంబులెన్స్ సిబ్బంది పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకరాగ,చికిత్స పొందుతూ మంగళవారం చనిపోవడం జరిగినది.ప్రస్తుతం ఇట్టి గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి గదిలో బద్రపరచనైనది.ఆనవాల్లు చామన ఛాయ వర్ణం,తల వెంట్రుకలు,గడ్డం తెలుపు,నీలి రంగు ఫుల్ టీషర్ట్,ఆకుపచ్చ లుంగీ ధరించి యున్నాడు.ఈ వ్యక్తి వివరాలు తెలిసిన పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు సంప్రదించ గలరు. ఎస్ఐ-పెద్దపల్లి: 8712656506, 8712656507



# తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర"రాంరెడ్డి"ది

● జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు వెంకటరెడ్డి ● కొత్తలింగాలలో నిర్వహించిన రాంరెడ్డి వెంకటరెడ్డి వర్ధంతి వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





**తెలుగు వెలుగు కామేపల్లి :** తెలుగు ప్రజల గుండెల్లో చేరుగని ముద్ర కీర్తి శేషులు,ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి వెంకట్ రెడ్డి ది అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.మంగళవారం కామేపల్లి మండలం కొత్త లింగాలలో నిర్వహించిన వర్ధంతి వేడుకలలో ఆయన పాల్గొని వెంకట్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు వెంకట్ రెడ్డి అనిఅన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు,మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు,తోటకూరి శివయ్య,ధారావత్ అనురాధ,దొడ్డ వేణు,భట్టు నాగ,భానోత్ లాల, సిరిపురపు రవి,వీరస్వామి, మాలోత్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# సన్ షైన్ స్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు

**పెద్దపల్లి మార్చి 1 (తెలుగు వెలుగు):** శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామ పరిధిలో గల సన్ షైన్ పాఠశాలలో అద్భుతమైన రుచి కలిగిన వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారా న్ని తీసుకోవాలని పిల్లలకి సూచించారు.మొబైల్ వాడడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు కూడా స్వయంగా మంచి ఆహారం పిల్లలకి అందియాలని కోరారు. గత 13 సంవత్సరాలుగా పాఠశాల నిర్వహిస్తున్న కరస్పాండెంట్ ని అభినందించారు.ఈ ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమంలో గోపగోని సారయ్య గౌడ్ తో పాటు సినీనటి మరియు సోషల్ యాక్టివిస్ట్ శిరీష మరియు సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ప్రత్యేక వంటకాలతో అందులో భాగంగా తెలంగాణ (అంబలి, సర్వపిండి, జొన్న రొట్టె) , కేరళ (స్విట్ కేక్, నెయ్యి అప్పం, సుహెన్), మహారాష్ట్ర (పూర్ణంపోలి మోదక్, పావ్ భాజీ) , ఆంధ్ర ప్రదేశ్ (పెసరట్టు, ఫిష్ ఫ్రై, పునుగులు), తమిళనాడు (గోంగూర చికెన్, లస్సి, ఎగ్ పరాటా), కర్ణాటక (స్ప్రింగ్ రోల్స్ , ఉపిట్టు కేసరిబాత్) వంటకాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ విద్యాసంవత్సరం నుండి డిజిటల్ విద్యని బోధిస్తున్నారని తెలియజేశారు.దీని వల్ల ప్రతి పిల్లవాడు నేర్చుకొనే విద్యా విధానంలో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు.ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం ప్రాధాన్యత ను తెలియజేస్తూ,ఆరోగ్య మే మహాభాగ్యం మన ఆరోగ్యం మన బాధ్యత అని తెలిపారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు పెద్దలు అందరూ జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని దీనివల్ల అనారోగ్య పాలవుతున్నారని మనం తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్త పడాలని, అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇటువంటి తిను బండారాలకు పిల్లలు దూరంగా ఉంచాలని సూచించారు. దీనిలోని భాగంగానే విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని మా పాఠశాల ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజం వంటలు చేసే నైపుణ్యానికి గిరాకీ పెరిగిందని,ప్రతి ఒక్కరు దీనిపైన కూడా అవగాహన పెంచుకొని ఈ రంగంలో కూడా రాణించడానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో వంటకాలను స్వయంగా తయారు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 115 రకాల పై వంటకాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు వీటిని స్వీకరించి తమ బాల్యపు అనుభూతులను నెమర వేసుకొని చిన్నారులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని వారు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ టీచర్ బుర్ర నారాయణ, మాజీ సర్పంచ్ ఆరీల్లి సుజాత రమేష్, మాజీ వార్డ్ సభ్యులు, శ్రీరాంపూర్ ASI నీలిమ , ఇన్చార్జి నిహారిక ,మమత , అంజుమ్ చిత్ర , నరేష్ ,సుప్రియ,నిహారిక, జెస్సీ, సుమలత శ్రీ లక్షిత, లీల, మౌనిక మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరంపాలెం, చంద్రేడు గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

● శానిటేషన్, త్రాగునీరు సరఫరా వ్యవస్థ పరిశీలన : కలక్టర్ పి ప్రశాంతి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్పష్టమైన త్రాగు నీరు ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.మంగళవారం రంగంపేట మండలం వీరం పాలెం, చంద్రేడు గ్రామాల్లో ఎంపిడివో, ఇతర క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది సమక్షంలో ఆమె పర్యటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఇటీవల చంద్రేడు గ్రామంలో డయేరియా కేసు నమోదైందని ఇందుకు శానిటేషన్,స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా విధానంలో గ్రామ స్థాయిలో తీసుకున్న చర్యలను క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం కోసం రావడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రజలకూ త్రాగునీరు సరఫరా చేస్తున్న ఓ హెచ్ ఆర్ ట్యాంక్ నిర్వహణా, క్లోరినేషన్ తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు తెలుసుకోవడం జరిగింది.త్రాగునీరు, శానిటేషన్ నిర్వహణ వ్యవస్థను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు తరచుగా ఇండ్ల ను సందర్శించి ఆరోగ్య పరమైన అంశాలను గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు.వేసవి దృష్ట్యా రానున్న రోజుల్లో వేడి తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవడం పై సూచనలు సలహాలు ఇవ్వాలని కలెక్టర్ ప్రశాంతి సూచించారు.వీరం పాలెం గ్రామం లో ఓ హెచ్ ఆర్ నిర్వహణ, గ్రామంలో శానిటేషన్ తీరును పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణ పై డోర్ టూ డోర్ ప్రచారం చేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.కలెక్టర్ వెంట ఎంపిడివో వివి సాయి బాబా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ సమాజ అధ్యక్షులు ఘనంగా గంధిగా రాజు జన్మదిన వేడుకలు







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో స్థానిక బసవేశ్వర మందిరంలో వీరశైవ లింగా సమాజం ఎడ్లబజార్ అధ్యక్షులు గంధిగా రాజు జన్మదిన వేడుకలు జిల్లా గౌరవాధ్యక్షులు సులగంటి సిద్దేశ్వర్ మాట్లాడుతూ రాజు చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమం లో స్థానిక మున్సిపల్ మాజీ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, జిల్లా గౌరవ అధ్యక్షులు సులగంటి సిద్దేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, సదాశివపేట వీరశైవ లింగాయత్ కార్యనిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి సిందిర్కేరి వినోద్ కుమార్, కోశాధికారి అమ్రాది రచ్చానా, జిల్లా నాయకులు వీరు మల్లేష్, సమాజ సభ్యులు అనిశెట్టి రాచప్ప , సతీష్,సిందోల్ రవికుమార్, విశ్వనాథ్, వైద్యనాథ్, ప్రవీణ్ కుమార్, మల్లు, చంద్రశేఖర్, వీరన్న,మల్లికార్జున్, సిద్ధోలు గుణాకర్ ,జిల్లా మహిళా కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి అన్నపూర్ణ, నర్మదా, అన్నపూర్ణ, కవిత, సంధ్య,సావిత్రి,పల్లవి, మల్లేశ్వరి, శివకళ, అరుణ, మల్లమ్మ, చమంత పాల్గొన్నారు

# మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలి

● వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

● పంచాయతీలలో 100% పనులు వసూలు చేయాలి

● ప్రతినెల జిల్లా స్థాయి అధికారులు ఎంపీడీవోలు విధిగా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో తనిఖీ చేయాలి

● ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

● జిల్లా అధికారులు,మండల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా మార్కింగ్ చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు ,పంచాయతీ కార్యదర్శులతో, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 136821 మంది అర్హులుగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. మంజూరు ఇచ్చిన ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎల్ఆర్ఎస్ డబ్బుల బ్యాలెన్స్ త్వరగా వసూలు చేయాలన్నారు. అన్ని గ్రామాలలో ఇంటి పన్నులు 100% వసూలు చేయాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని గ్రామాలలో ముందస్తు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా గ్రామీణ మంచినీటి సరఫరా, మిషన్ భగీరథ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రతిరోజు కనీసం 60 మందికి కొత్తపనులు ఉపాధి కల్పించేలా ఉపాధి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ,పంచాయతీ సెక్రెటరీ అవసరమైన పనులు గుర్తించాలని ప్రజలకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ సిసి రోడ్లు అనుమతులు ఉన్న ఇతర రోడ్లు వేగవంతంగా పూర్తి చేయాలని ,పాఠశాలలకు ,ఎంపీడీవో కార్యాలయాలకు, ఆసుపత్రులకు ,మండలాల్లోని కమ్యూనిటీ అవసరాలకు గుర్తించిన మంజూరైన రోడ్లను వేగవర్ధంగా పూర్తి చేయాలని అన్నారు.మండల స్థాయిలో ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో మిషన్ భగీరథ గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా పైప్లైన్లు డ్యామేజ్ అయితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని హ్యాబిటేషన్లలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని. అన్ని గ్రామపంచాయతీలో మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పశువుల నీటి తొట్టెలలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఈసారి ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఎంపీడీవోలు , ప్రత్యేక అధికారులు గురుకులాలలో సంక్షేమ వసతి గ్రహాలలో ప్రతినెల తప్పనిసరి తనిఖీలు చేయాలని ,మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వసతి గృహాలు, గురుకులాలలో కూరగాయల స్టోరేజ్ పై పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు పారిశుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ సెక్రటరీలు ఈ విషయంలో గురుకులాలు వసతి గృహాల సిబ్బందిని సమన్వయం చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డిపిఓ సాయిబాబా ,పి డి హౌజింగ్ చలపతి రావు , జిల్లాలోని ఎంపీడీవోలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు విశాఖపట్నం పీఠాధిపతి పూజ్యశ్రీ రామానంద భారతి స్వామి రాక



**రామాపురం మార్చి 04(తెలుగు - వెలుగు):** నేడు శ్రీ సౌభాగ్య భువనేశ్వరీ పీఠం విశాఖపట్నం పీఠాధిపతి పూజ్యశ్రీ రామానంద భారతి స్వామి మండలంలోని నీలకంఠరావుపేట గ్రామం శ్రీ దర్బార్ సాయి నగరంలో వెలసిన శ్రీ శ్రీ దుర్గా మాతాజీ దర్గా స్వామిజి మందిరానికి మధ్యాహ్నం 12 గంటలకు వస్తున్నట్లు దర్గా నిర్వాహకులు శ్రీ శంకరయ్య స్వామి సత్య మయ్య స్వాములు తెలిపారు కావున భక్తులందరూ పాల్గొని సద్గురువుల అనుగ్రహ ఆశీస్సులు పొందవలసినదిగా కోరారు

# రైతులు పంటలు బీమా పొందేందుకు ఈ కేవైసీ తప్పనిసరి

- మండల వ్యవసాయ అధికారి వై నాగమణి



**రామాపురం మార్చి 04(తెలుగు - వెలుగు):** పంటల బీమా ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వై నాగమణి తెలిపారు ఆమె మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కాలధ్యక్రమంలో భాగంగంగా కుమ్మరపల్లి, బండపల్లె గ్రామాలలోని రైతులతో సమావేశమై పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజనులో సాగు చేసిన పంటల వివరాలను. అదిగి తెలుసు కొన్నారు. రబీ సీజన్లో "ఈ-క్రాప్ నందు నమోదైన పంటలకు, రైతులు తప్పని సరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఆధార్ కార్డుతో ప్రస్తుతం ఉన్న ఫోన్ నెంబర్ లింక్ అయి ఉండాలని ఆమె రైతులను కోరారుభూమి కలిగిన రైతులు వ్యవసాయ శాఖ ద్వారా లబ్ధి పొందే పథకాంలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పని సరిగ్గా -రైతు సేవా కేంద్రంలో తంబు పెట్టి నమోదు చేసుకోవాలన్నారు రైతు సేవా కేంద్రానికి రైతు యొక్క పట్టాదారు పాసు పుస్తకము" ఆధార్ కార్డు, ప్రస్తుత ఫోన్ నెంబర్ లింక్ అయిన ఆధార్ కార్డు ఫోన్ నెంబరు రైతు సేవ కేంద్రంలో అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ ప్రపంజని హారిష్, మంజుల పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసమే ప్రజా దర్బార్: టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి





**రాయచోటి మార్చి 04(తెలుగు - వెలుగు):** రాయచోటి నియోజకవర్గంలోని ప్రజలు ఎటువంటి సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టిడిపి నాయకులు మౌర్య రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మౌర్య రెడ్డి మాట్లాడుతూ, అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గా ప్రజలు ఎటువంటి సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గాన్ని సమస్యల రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మృతి చెందిన సహచరుడి కుటుంబానికి ఆసరాగా నిలిచిన ఫోటో , వీడియో గ్రాఫర్‌లు



**మైదుకూరు 04(తెలుగు - వెలుగు):** ప్రమాదవశాత్తు రోడ్ యాక్సిడెంట్ లో చనిపోయిన ఫోటోగ్రాఫర్ మైదుకూరు కు చెందిన చంటి కుటుంబానికి 1,33,200 రూపాయలను మంగళవారం రోజు మైదుకూరు లోని మృతి చెందిన చంటి ఇంటివద్ద మైదుకూరు మరియు ప్రొద్దుటూరు ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరపున ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమంలో మైదుకూరు మరియు ప్రొద్దుటూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సారైటి డిప్లొమా విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు మార్చి 04(తెలుగు - వెలుగు):** మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు మార్చి 1 వ తేదీన చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీ వీల్స్ ఇండియా లిమిటెడ్ వారు అప్రెంటిస్ ఆర్ ట్రైనీ ఉద్యోగాల కొరకు పాలిటెక్నిక్ ఈఈఈ ఫైనలియర్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో హర్ష వర్ధన్, గంగా మహేష్, శివ భరత్, మాధవ్, ముని స్వామి, హేమంత్ కుమార్, సుష్మిత, సుధీర్, చరణ్ కుమార్ రెడ్డి, లక్ష్మి కళ్యాణ్,భార్గవి, వర ప్రసాద్, కిరణ్ కుమార్, అర్షియా, రెడ్డి భాష, సారా,చిన్న నరసింహ, శ్రీనాథ్ మొత్తం 18 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి కంపెనీ తరపున ఆఫర్ లెటర్స్ మంగళవారం అందజేయడం జరిగిందని, వీరికి నెలకు 18 వేల వేతనము ఇవ్వబడుతుందని టీ.పి.ఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన వారిని చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వేంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు అభినందనందించారు.

# ఆటో కార్మికులపై నూతన వాహన చట్టాలతో ప్రభుత్వ అధికారులు చేస్తున్న దాడులు ఆపాలి: ఏఐటియూసీ




**పత్తికొండ మార్చి 04(తెలుగు - వెలుగు):** ఆటో కార్మికులపై నూతన వాహన చట్టాలతో ప్రభుత్వ అధికారులు చేస్తున్న దాడులు ఆపాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్. క్రిష్ణయ్య, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి ఎం.రంగన్నలు అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు జి. నెట్టేకంటయ్య అధ్యక్షతన ఆటో కార్మికుల సమస్యలపై ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 894 గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి నూతన చట్టాలు జీవో నెంబర్ 21%డ%31పేరుతో భారీ జరిమానాలు విధిస్తూ ఆటో కార్మికులను వేధిస్తున్నారన్నారు.తక్షణమే అధికారులు ఆటోలపై చేస్తున్న దాడులను ఆపి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో రంగాన్ని కాపాడాలని ఎద్దేవాచేశారు.ఆటో డ్రైవర్స్ %డ% మోటారు కార్మికులకు ప్రభుత్వం వాహన మిత్ర వెంటనే ఇవ్వాలి. జి.ఓ.నెం.21%డ% 31 రద్దుచేయాలని అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై పునరాలోచన చేయాలి. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ %డ%మోటారు కార్మికులకు వాహనమిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని, భారీగా జరిమానాలు పెంచే జి.ఓ. నెం.21%డ% 31 రద్దు చేస్తామని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేస్తామని, డీజిలు పెట్రోలు ధరలు తగ్గిస్తామని, టాటా మ్యాజిక్ వ్యాన్లు, జీపులు, కార్లుకు గ్రీన్ ట్యాక్స్, లేబర్ ట్యాక్స్, థర్డ్ పార్టీ ఇన్స్యూరెన్స్, టోల్ గేట్ ఫీజులు తగ్గిస్తామని హామీ ఇచ్చి, చంద్రబాబు అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటినా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా డ్రైవర్లను నమ్మించి మోసం చేశారు. 2025 ఫిబ్రవరి 24 నుండి జరుగు రాష్ట్ర శాసనసభ సమావేశాలలో ఆటో డ్రైవర్స్ ,మోటారు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షుడు రాజప్ప టౌన్, పెద్ద హుల్తి, దూదేకొండ ఆటో కార్మికులు అక్రమ భాష మొలగవల్లి రమేష్, రాజు మాలిక్, చంద్రశేఖర్ రెడ్డి, ఈడిగ వీరేష్ వీర భాష, దొడ్డ నాగరాజు, రవి,ఉచ్చన్న,మూల రమేష్, రఫీ, విజయ్ సిమెంట్ నగర్ శీను, వెలమకూరు వెంకటేష్ అమాలి సంఘం కార్మికులు సుంకన్న, నాగన్న రామాంజనేయులు, సోమశేఖర్, రంగస్వామి, ఉసేని పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఫలితాల్లో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు జేజేలు

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా



**రాయచోటి మార్చి 04(తెలుగు - వెలుగు):** గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో అరుదైన రికార్డు సొంతం చేసుకున్న తెలుగుదేశం పార్టీ అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఐదు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు ఉన్నాయి 2023 వ సంవత్సరంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు కూడా తెలుగుదేశం పార్టీ విజయ డంకా మోగించిందని తెలిపారు 2025 లో జరిగిన మరో స్థానాలలో కూడా తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అరుదైన విజయం సొంతం చేసుకుందని తెలిపారు ఒక రాష్ట్రంలో 5/5 గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీలు ఒకే రాజకీయ పార్టీ నుండి గెలవడం చరిత్రలో అరుదైనవిషయమని దేశంలో ఇలాంటి అరుదైన రికార్డు సాధించడం ఒక్క తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తెలిపారు రాష్ట్ర ప్రజలలో చంద్రబాబు నాయుడు గారిపై ఎంతో నమ్మకం ఉన్నదని అధికారంలో వచ్చే కేవలం 9 నెలల్లోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం దిశలో ముందుకు వెళుతుందని ఇది ప్రజలందరూ గమనిస్తున్నారు అని తెలిపారు దానికి తర్పణం ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు అని తెలిపారు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గౌరవ ఐటి విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారు ఇరువురు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ప్రపంచ పుటలలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్న ఇరువురికి రాష్ట్ర ప్రజల దీవెనలు ఉన్నాయన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇంతటి ఘన విజయం సాధించినందుకు ముఖ్య పాత్రలు పోషించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంజనేయ రెడ్డి నరసింహనాయుడు అంజద్ ఖాన్ శేఖర్ రెడ్డి గంగాధర్ రెడ్డి రఫీ రోపో హైదర్ అమీర్ తదితరులు పాల్గొన్నారు

# జాబ్ కార్డులు ఉన్న వారందరికీ ఉపాధి పనులను కల్పించాలి

- వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు 04(తెలుగు - వెలుగు):** జాబ్ కార్డులు ఉన్న వారందరికీ ఉపాధి పనులను కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పని ప్రదేశంలో పని చేస్తున్న కూలీలతో మాట్లాడారు. ప్రతి రోజు పనులకు ఏ సమయానికి వస్తున్నారు, ఎంత సేపు ఉంటారు, కూలీ ఎంత పడుతోంది అని ఆరా తీశారు.వేసవి కాలం అయినందున ఉదయం త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. త్వరలో వేతనం మంజూరు కు సంబంధించి నిధులు విడుదల అవుతాయని కలెక్టర్ కూలీలకు తెలిపారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పనులు ఎక్కడ నుండి ఎక్కడ వరకు పెట్టారు, ఎంత మంది పనులకు హాజరయ్యారు అని కలెక్టర్ మస్టర్ డేటా ద్వారా వెరిఫై చేశారు.ఎన్ఎంఎస్ఎస్ యాప్ లో అప్డేట్ చేస్తున్నారా, వేతనాలు ఎంత ఇస్తున్నారు, వేతనాలు ఇచ్చినట్లు కూలీలకు రిసీప్ట్ ఇస్తున్నారా అని కలెక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు.ఆర్థిక సంవత్సరం మార్చి తో ముగియనందున కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఈ మూడు నెలల్లో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒకరికి ఎక్కువ సంఖ్యలో ఉపాధి పనులు కల్పించాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. ఫామ్ పాండ్ లను కర్నూలు జిల్లా లో ఒకప్పుడు బాగా చేసేవారని, అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ఫామ్ పాండ్ లను తవ్వి నీటిని నిలువ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**పలుగు చేత పట్టిన జిల్లా కలెక్టర్..** ఉపాధి హామీ పనులను పరిశీలించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ కాసేపు పలుగు చేత పట్టి కూలీలతో కలిసి మట్టి తవ్వి వారితో ముచ్చటించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్, డ్వామా పిడి వెంకటర మణయ్య, తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపిడిఓ సుహాసిని, డ్వామా ఎపిడి లక్ష్మన్నలు పాల్గొన్నారు.

# భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

## 3.50 లక్షల విలువ చేసే కర్ణాటక మద్యం స్వాధీనం, బొలెరో సీజ్

**ఆదోని మార్చి 04(తెలుగు - వెలుగు):** కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో భారీ కర్ణాటక మద్యం కర్నూల్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఆలూరు రోడ్ లక్ష్మమ్మ ఆర్చ్ సమీపంలో పోలీసులు దాడి చేసి వాహనాలు తనిఖీ చేశారు. సుమారు 3.50 లక్షల విలువ చేసే 80 బాక్సుల కర్ణాటక మద్యం మద్యం తరలిస్తున్న బొలెరో వాహనం సీజ్ చేశారు. మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తి పరారయ్యాడు. వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు మీడియాకు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 05 మార్చి 2025



# రెవెన్యూ శాఖకు సంబంధించి అర్జీల సమస్యలను గడువులోపు పరిష్కరించాలి

**● నిబంధనల ప్రకారం రైతులకు ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



**కర్నూలు మార్చి 04(తెలుగు - వెలుగు):** రెవెన్యూశాఖకు సంబంధించి వచ్చే అర్జీలను గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి సంబంధించి వెల్దుర్తి మండలంలో మాత్రం సర్వే కి సంబంధించిన అర్జీల పరిష్కారం గడువు దాటడం తో కలెక్టర్ సర్వేయర్ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.సర్వేయర్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసి, సంజాయిషీ అడగాలని కలెక్టర్ కర్నూలు ఆర్ డి ఓ ను ఆదేశించారు.రీ సర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సులకి సంబంధించిన వివరాలు గ్రామాల వారీగా లేకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నివేదికలను సక్రమంగా రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ సర్వీస్ లకి సంబంధించి ఇంటిగ్రేటెడ్ సర్వీస్ లకు సంబంధించిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లో 85 గడువు దాటి ఉన్నాయని, ఈ అంశం పై సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను, ఫోన్ ద్వారా డిఆర్వో ను ఆదేశించారు.పీజీఆర్ఎస్ కి సంబంధించి ఒక అర్జీ విలేజ్ సర్వేయర్ లాగిన్ లో చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉండడం గమనించి వెంటనే ఆ విలేజ్ సర్వేయర్ ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.పీజీఆర్ఎస్ కి సంబంధించి అర్జీల వివరాలపై వీఆర్వో లకు పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.వెల్దుర్తి మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన గ్రామంలో రీ సర్వే పనులు ఏ విధంగా జరుగుతున్నాయి, గ్రౌండ్ ట్రూతింగ్ పనులు మొదలు పెట్టారా, రోజుకి ఎన్ని ఎకరాలు రీ సర్వే చేస్తున్నారు? ఎన్ని రోవర్లు ఉన్నాయి?ఎన్ని టీమ్ లు ఉన్నాయి, గ్రౌండ్ వ్యాలిడేషన్ కి ఎంత సమయం పడుతోంది, రీ సర్వే సమయంలో రైతులకు ముందుగానే నోటీసులు ఇస్తున్నారా అనే విషయాలను కలెక్టర్ తహశీల్దార్, మండల సర్వేయర్ లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కార్యాలయ సిబ్బంది గదులను పరిశీలిస్తూ ఎంతమంది వీఆర్వోలు ఉన్నారు? కార్యాలయంలో సిబ్బంది ఎంతమంది ఉన్నారు అని కలెక్టర్ తహశీల్దార్ ను ఆరా తీశారు. కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వద్ద ఉన్న మ్యూటేషన్ రికార్డ్స్ ను పరిశీలిస్తూ, ప్రతి మ్యూటేషన్ కు పక్కగా ఫైళ్లు నిర్వహించాలని,పి జి ఆర్ ఎస్ కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్%అశీశీ% నమోదు చేసుకోవాలని, రికార్డ్స్ జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మండల తహసిల్దార్ చంద్రశేఖర వర్మ, ఎంపీడీవో సుహాసిని, తదితరులు ఉన్నారు.

# వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్‌లో ఉమెన్స్ డే వారోత్సవాలు



**ప్రొద్దుటూరు మార్చి 04(తెలుగు - వెలుగు):** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మంగళవారం మెడికల్ క్యాంప్ కడప జిల్లా పోలీస్ శాఖ వారు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు వికసిత ఫౌండేషన్ సంయుక్తంగా కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ ప్రొద్దుటూరు డిఎస్పి భావన ముఖ్య అతిథిగా విచ్చేసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్, డాక్టర్ పద్మజ,డాక్టర్ జ్యోతి, డాక్టర్ నజ్మా బీజన్, డాక్టర్ సుజాత మహిళ మణులకు వారి వారి వ్యాధి సంబంధిత చికిత్స నిమిత్తం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ డిఎస్పి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి విద్య వైద్య ఆరోగ్య రక్షణ వాణిజ్య వంటి అనేక విభాగాల్లో కూడా ముందంజలో ఉండి అభివృద్ధి చెందాలని ఆమె సూచించారు. డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ మెడికల్ క్యాంపును అందరూ సద్వినియోగపరుచుకోవాలని మహిళలు వారి యొక్క సమస్యలపై పోరాడి తమ కాళ్ళపై తాము నిలబడేలా మనోధైర్యంతో ముందుకు రావాలని తెలియజేశారు. ఈ మెగా క్యాంపుకు విచ్చేసిన డాక్టర్లకు మరియు డిఎస్పికి వికసితా ఫౌండేషన్ ఫౌండర్ శూలం లక్ష్మీదేవి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ మహిళలు స్వతహాగా శక్తివంతులు వారి యొక్క మనోధైర్యం ఓపికతో ఎన్నో విజయాలు సాధించగలరని వారికి ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క పద్ధతిలో గౌరవ డిఎస్పీకి స్వాగతం పలికారు. ఈ మెడికల్ క్యాంప్ నందు ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న 118 మంది మహిళలు ఈ మెడికల్ క్యాంపు నందు పాల్గొని డాక్టర్లను సంప్రదించారు. ఈ కార్యక్రమంలో డాన్సర్ మహి, లక్ష్మీ, దేవిక, జ్యోతి, సుబ్బయ్య, కళాశాల విద్యార్థిని విద్యార్థులు, కళాశాల మహిళ ఉపాధ్యాయులు, ఎన్సీసీ ట్రైనర్ దావీదు .పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా సాధికారత పై అవగాహన

**● ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ ఎం. వెంకటాద్రి**



**రాయచోటి 04(తెలుగు - వెలుగు):** జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అన్నమయ్య జిల్లా గౌరవనీయ అదనపు పోలీసు అధికారి శ్రీ ఎం. వెంకటాద్రి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల రాయచోటిలో నిర్వహించిన మహిళా సాధికారత కార్యక్రమంకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఐ. రవి శంకర్ రెడ్డి (సర్కిల్ ఇన్‌స్పెక్టర్, మహిళా పోలీస్ స్టేషన్, రాయచోటి), ఇతర పోలీసు సిబ్బంది, అలాగే పీలేరు, సంపేపల్లి, రామాపురం నుండి విద్యార్థులు పాల్గొన్నారు.ప్రధాన అతిథిగా హాజరైన అడిషనల్ ఎస్పీ ఎం. వెంకటాద్రి మహిళల సాధికారతలో పోలీసు సిబ్బందికి ఉన్న కీలక పాత్రను వివరించారు. మహిళలు తమ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని, దుర్మార్గులను సమాజంలో ఎదుర్కొనేలా ఆత్మవి శ్వాసాన్ని పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, స్త్రీలను గౌరవించడం మన భారతీయ సంప్రదాయంలో ప్రధాన అంశమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించడమే కాకుండా, వారిని సాంఘిక, ఆర్థిక, మరియు రాజకీయ రంగాలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వివరించారు.కళాశాల ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ విశాలాక్షి, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సునీత మరియు అరుణ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకి పరిస్కారం ఉంటుంది



**ప్రొద్దుటూరు మార్చి 04(తెలుగు - వెలుగు):** ప్రతి సమస్యకి పరిస్కారం ఉంటుందని వ్యక్తిత్వ వికాస నిపుణులు, మనస్తత్వవేత్త సింగంశెట్టి అభిషేక్ తెలిపారు. మంగళవారం మండలంలోని నరసింహాపురం లో వున్న వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో కే.సి. పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయానికి ఎనిమిది సూత్రాలు అనే అంశయం పై అవగాహనా సదస్సు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సిద్దేశ్వర రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ధారణాశక్తిని పెంపొదిందించి ప్రగతిపథంలో నడిపించే లక్ష్యంతో పయనించాలని, మెదడుకున్న శక్తిని గుర్తుంచుకోవడం, ఆలోచనాతీరును మార్చుకోవడం, ధారణాశక్తిని అభివృద్ధిచేసుకోవడం ఎలాగో వివరించారు. చదువును ఆరాధించడం మంచి విద్యార్థిగా, మంచి శిస్యుడిగా, పలువురికి ఆదర్శంగా నిలవడానికి అవసరమైన మార్గాలు సూచించారు. ఆత్మవిశ్వాసం ఉండేలే గానీ దేన్నైనా సాధించగలమన్న నమ్మకం వస్తుందని, వ్యక్తిగత విషయాల్లో అయినా, వృత్తిలో అయినా ఆత్మవిశ్వాసంతో తీసుకునే నిర్ణయాలు, చేసే పనుల్లో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. తమను తాము మార్చుకుని ప్రపంచన్ని కొత్త దృష్టికోణంతో చూస్తూ విజయం సాధించడమెలాగో తెలిపారు. మనం విచారంగా ఉంటె జీవితం పరిహాసం చేస్తుందని, మనం సంతోషంగా ఉంటె జీవితం చిరునవ్వు చిందుస్తుందని, మన సంతోషం ఇతరులకు పంచితే జీవితం సలామ్ చేస్తుందని తెలిపారు. అంతేకాకుండ మిమ్మల్ని మీరు ఎవరితోనూ పోల్చుకోవద్దని ఆలా చేస్తే మిమ్మల్ని మీరు అవమానించుకున్నట్లు అని, దీని వాళ్ళ ఆత్మ విశ్వాసం సన్నగిల్లుతుందని, పరిష్కారం లేని సమస్యలు ఉండవని ప్రతి సమస్యకి పరిస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి హుస్సేన్ రెడ్డి, ఎమ్.వి.వి. ప్రసాద్, ఏ.ఓ. ఎమ్. రజనీకాంత్ రెడ్డి, విద్యార్ధి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సీజనల్ ఫ్రూట్స్ తప్పనిసరిగా తీసుకోవాలి



**ప్రొద్దుటూరు మార్చి 04(తెలుగు - వెలుగు):** ప్రతి ఒక్కరూ సీజనల్ ఫ్రూట్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ప్రముఖ నేత్ర వైద్యురాలు డాక్టర్ మౌనిక తెలిపారు. మంగళవారం ఎస్పీసిఎస్ రామేశ్వరం స్కూల్ లో 56 మందికి జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వారా ఉచితంగా అద్దాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తో పాటు ఏ సీజన్ లో అందుబాటులో ఉండే పండ్లు ఆ సీజన్ లో తప్పక తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం తో పాటు ప్రతి రోజు ఇచ్చే గుడ్డుతో పాటు రాగి గంజి, చక్కీ లు తీసుకోవడం వలన ఆరోగ్యపుష్టి కలుగుతుందని వివరించారు. ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే లభిస్తాయని తెలిపారు తదుపరి ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఈ స్కూల్ లో సుమారు 10 శాతం మందికి దృష్టి లోపం ఉందని కావున ప్రతి ఒక్కరు కూడా డాక్టర్ మౌనిక చెప్పినట్లు పిల్లలు పాటిస్తే, అలాగే మేనరికం వివాహాలు చేసుకోకుండా అరికట్టాలని కోరారు. పాఠశాల హెడ్ మాస్టర్ సత్య బాబు మాట్లాడుతూ ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ రఘు రామిరెడ్డి 2024 అక్టోబర్ లో తమ స్కూల్ నందు అందరు పిల్లలను చాలా సమయం తీసుకొని 3 రోజులు చాలా చక్కగా ప్రైవేట్ ఆసుపత్రికిలకు దీటుగా పరీక్షలు చేసి ఈ రోజు కళ్లఅద్దాలు ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. తదుపరి డాక్టర్ మౌనిక, సత్య బాబు చేతుల మీదుగా అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఓ శ్రీదేవి, ఏఎన్ఎంలు విజయ కుమారి, రాధ, ఆశా లక్ష్మి పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు: టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి



**రాయచోటి మార్చి 04(తెలుగు - వెలుగు):-** రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని టిడిపి నాయకులు మౌర్య రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం టౌన్‌లో టిడిపి నాయకులు మౌర్యరెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి మాట్లాడుతూ..... రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు నీరు సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రాధాన్యత క్రమంలో అవసరమైన ప్రతి గ్రామంలో బోర్లు వేసి పైపులైన్ ల ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో శాశ్వత నీరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఘనంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు



**ఆస్పరి మార్చి 04(తెలుగు - వెలుగు):** ఆలూరు వైకాపా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి జన్మదిన వేడుకలను ఆస్పరి లోని స్థానిక గాంధీ పార్క్ వద్ద ఆస్పరి వైకాపా మండల కన్వీనర్ బసవరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారంఎమ్మెల్యే బుసినే విరూపాక్షి జన్మదిన వేడుకల్లో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని కోరారు. రాబోవు కాలంలో మరిన్ని పదవులు పొంది ఉన్నంత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి జడ్పిటిసి దొరబాబు, మాజీ సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, ఆస్పరి సర్పంచ్ మూలింటి రాఘవేంద్ర, ఆలూరు వైకాపా యూత్ అధ్యక్షులు డి.అశోక్, వైస్ ఎంపీపీ తెవుల ప్రకాష్, హాలిగేర సర్పంచ్ నాయుడు, శంకరబండ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, చిగలి సర్పంచ్ రాధాకృష్ణ, గుడిసె మహానంది, కేశవరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి,శేఖర్, చిన్న రెడ్డి, యాటకల్లు శివ, వీరేంద్ర, రాజు, మల్లేష్, ఉల్తేప్ప, మల్లయ్య, హుసేని శీను తదితరులు పాల్గొన్నారు.



# తొండూరు విద్యార్థుల ప్రతిభ

**తొండూరు, మార్చి 04(తెలుగు - వెలుగు):** రాష్ట్రస్థాయి చేతి రాత పోటీల్లో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ ఎం.డి. మీరాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి జరిగిన రాష్ట్రస్థాయి చేతిరాత పోటీల్లో కడప జిల్లా తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్ర స్థాయి చేతరాత పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనపరచి రాష్ట్ర స్థాయి హ్యాండ్ రైటింగ్ లో ఇద్దరికి బెస్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డులు ఏడు మంది విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ మెరిట్ సర్టిఫికెట్స్ లను అందుకున్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల హెడమాస్టర్ సుబ్బారెడ్డి మరియు కృష్ణారెడ్డి,చేతిరాత నిపుణులు మల్లేశ్వర రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. అంతేకాకుండా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు విజేతలుగా నిలచిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



**యాడికి మార్చి 04(తెలుగు - వెలుగు):** యాడికి మండలం వేములపాడు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ గారు హాజరు కావడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ రైతులందరూ తప్పకుండా ఏపీ.ఎఫ్ ఆర్ .రైతుల ప్రత్యేక గుర్తింపు కార్డులు పొందాలన్నారు. ఈ గుర్తింపు సంఖ్య లేకపోతే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథ కాలు అందవన్నారు.రబీలో దిగుబడులు సరిగ్గా రానందున యాడికిను కరువు మండలంగా ఖరారు చేయుటకు ప్రతిపాదనలు పంపమన్నారు,రైతులకు వ్యవసాయ పనిముట్లు రాయితీపై త్వరలో ఇస్తాము అన్నారు.పంటల యాజమాన్యంపై ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రం ద్వారా సలహాలు తీసుకోని మంచి దిగుబడులు పొందాలన్నారు. మండల వ్యవసాయ అధికా రి మహబూబ్ బాషా,వ్యవసాయ విస్తరణ అధికారి జహీరూన్, గ్రామ వ్యవసాయ అధికారి సతీష్ బాబు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యువత ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి

**- మంత్రి లోకేష్‌ను కలిసిన నూతన ఎమ్మెల్సీలు రాజా, రాజశేఖర్**

**మంగళగిరి మార్చి 04(తెలుగు - వెలుగు):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్ మంగళవారం మంగలగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలను మంత్రి అభినందించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఈ విజయంతో మనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. రాష్ట్రంలో యువత మనపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చే దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనను కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని లోకేష్ చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో దేవినేని ఉమ, నెట్టెం రఘురాం, ముమ్మిడివరం ఎమ్మెల్యే సుబ్బరాజు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే వర్మ, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు తదితరులు ఉన్నారు.





# ఏపీలో మరో ఎమ్మెల్సీ పోరుమండలి నోటిఫికేషన్ జారీ..



**అమరావతి:**ఏపీలో మరో ఎమ్మెల్సీ పోరుకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఖాళీ అయిన రెండు గ్రాడ్యుయేట్, ఓ టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగి ఇవాళ ఓట్ల లెక్కింపు కూడా నిర్వహిస్తున్నారు. ఇవాళ రాత్రికి వీటి ఫలితాలు కూడా వెలువడనున్నాయి. ఆలోపే శాసనమండలిలో మరో ఐదుగురు ఎమ్మెల్సీ పదవీకాలం ముగియడంతో వారి రిటైర్మెంట్ పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సీట్లకు త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి.ఈ నెల 29న ఏపీ శాసనమండలిలో ఐదుగురు సభ్యులు రిటైర్ అవుతున్నారు. వీరిలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, అశోక్?బాబు, బీటీ నాయుడు, యనమల రామకృష్ణుడు ఉన్నారు. వీరి రిటైర్మెంట్, ఎమ్మెల్సీ సీట్ల ఖాళీపై ఇవాళ మండలి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. వీళ్ల రిటైర్మెంట్ ను మండలి నోటిఫై చేశాకే ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. దీంతో ఈ ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమగమైంది.ఇప్పటికే ఈ ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. దీని ప్రకారం ఇవాళ ఈ ఐదు సీట్లలో ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవుతుంది.

అనంతరం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. ఈ నెల 10 వరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. అనంతరం మార్చి 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఆ తర్వాత 13న నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవచ్చు. మార్చి 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు విడుదల చేస్తారు.

# విజయవాడ-చిలకలూరిపేట మధ్య ప్రయాణికులకు గుడ్ న్యూస్

**విజయవాడ:**కోల్ కతా-చెన్నై జాతీయరహదారిపై విజయవాడ నుంచి చిలకలూరిపేట మధ్య ప్రయాణాలు చేసే వారికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ ఏ ఐ) గుడ్ న్యూస్ చెప్పింది. నానాటికీ రద్దీగా మారుతున్న ఈ బెల్ట్ లో ప్రయాణాలను మరింత సులభతరం చేసేలా ఓ అత్యాధునిక పరిజ్ఞానాన్ని అమల్లోకి తీసుకొస్తోంది. దీంతో ఇకపై ఈ రెండు నగరాల మధ్య ప్రయాణాలు చేసే వారికి ట్రాఫిక్ తో పాటు ఇతర సమస్యలకు చెక్ పడనుంది.ఎన్ హెచ్ ఏ ఐ దేశవ్యాప్తంగా ప్రధాన జాతీయ రహదారులపై ప్రయాణాల్ని మరింత సౌకర్య వంతంగా మార్చేందుకు అడ్వాన్సెడ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్ (ఏటీఎంఎస్)ను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ కిలోమీటర్ కు ఓ సీసీ కెమెరా ఏర్పాటు చేస్తారు. వీటిని నిత్యం పరిశీలించేందుకు ఓ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటవుతుంది. ఇందులో సదరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి తమ టీమ్స్ తో నియంత్రిస్తారు.అలాగే ప్రమాదాలు జరిగితే వెంటనే గుర్తించి వాహనాలను రోడ్డుపై నుంచి పక్కకు తప్పిస్తారు. అలాగే వేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి వాటికి జరిమానాలు కూడా విధించేందుకు స్పీడ్ గన్స్ ఏర్పాటు చేస్తారు. జాతీయ రహదారిపై ఎక్కడెక్కడ ఏయే వేగాలతో వెళ్లాలో నియంత్రణ బోర్డులు కూడా ఏర్పాటు చేస్తారు. దీంతో పాటు ఈ సిస్టమ్ ను పోలీసు కమాండ్ కంట్రోల్ కు లింక్ చేసి ఆటోమేటిగ్గా జరిమానాలు విధిస్తారు. దీంతో వాహనదారులు ఈ రోడ్డుపై అనుమతించిన వేగాలతోనే ప్రయాణాలు చేయాలి.ముందు విజయవాడ-చిలకలూరి పేట జాతీయ రహదారిపై ఈ సిస్టమ్ అమలు చేశాక, విజయవాడ పశ్చిమ బైపాస్ పైనా అమలు చేస్తారు.



గన్నవరం సమీపంలోని చిన్న అవు ట పల్లి నుంచి విజయవాడ శివార్లలో ఉన్న గొల్లపూడి వరకూ నిర్మిస్తున్న 48 కిలోమీటర్ల విజయవాడ బైపాస్ త్వరలో పూర్తి కానుంది. అనంతరం దీనిపైనా ఈ ట్రాఫిక్ సిస్టమ్ అమల్లోకి రానుంది. దీంతో నిబంధనల మేరకు ప్రయాణాలు చేసే వారికి ఇది మేలు చేస్తుందని చెప్తున్నారు.

# ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్..! కూటమికి టెన్షన్



**గుంటూరు :**తాజాగా ఏపీ శాసనమండలిలో ఖాళీ అవుతున్న మూడు సీట్లకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఇందులో రెండు గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ సీట్లతో పాటు మరో టీచర్స్ ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీ సీటు ఉన్నాయి. కృష్ణా-గుంటూరు జిల్లాల, ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికలు జరిగాయి. అలాగే ఉత్తరాంధ్రలో టీచర్స్ ఎమ్మెల్సీ కోటా ఎన్నికలు జరిగాయి. వీటిలో టీడీపీతో పీడీఎఫ్, యూటీఎఫ్ పోటీపడ్డాయి. వైసీపీ పోటీకి దూరంగా ఉంది.ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ సీటుకు జరిగిన ఓట్ల లెక్కింపు విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీలో జరుగుతోంది. అలాగే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతోంది. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లను గుంటూరు ఏసీ కాలేజీలో లెక్కిస్తున్నారు. కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీ సీటుకు 25 మంది, గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ సీటుకు ఏకంగా 35 మంది పోటీ పడ్డారు. ఈ రెండు సీట్లలో ప్రధాన పోటీ టీడీపీ, పీడీఎఫ్ అభ్యర్థుల మధ్యే ఉంది.ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ సీటుకు మాత్రం బహుముఖ పోటీ జరిగింది. ఇందులో టీడీపీ అభ్యర్థికి పోటీగా యూటీఎఫ్, పీడీఎఫ్ అభ్యర్థులు పోటీ పడ్డారు. దీంతో ఈ సీటులో ఫలితంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలన్నీ ఇవాళ అర్ధరాత్రి వరకూ తేలే అవకాశం ఉంది. అలాగే అధికార టీడీపీకి, కూటమికీ ఎదుర్కొంటోంది.

# రాజకీయాలకు దూరమన్నారు.. ‘విజయసాయి’ ఇలా ఆశ్చర్యపరిచారు!

**హైదరాబాద్ :**‘ఊరికే రారు మహానుభావులు’ అని.. రాజకీయల్లో ఆరితేరిన గండరగండరులు ఏదీ చేసినా విచిత్రమే.. అందులో అర్థం పరమార్థం ఉంటుందని అంటారు.. ఇప్పుడు వైసీపీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన ఆ పార్టీ ఒకప్పటి నంబర్ 2 నేత విజయసాయిరెడ్డి మరోసారి తన చర్యలతో రాజకీయవర్గాలను ఆశ్చర్యపరిచారు. ‘రాజకీయ సన్యాసం తీసుకుంటున్నా.. ఇక నాకు నచ్చిన వ్యవసాయం చేసుకుంటాను’ అంటూ ఫాంహౌస్ లో ఫొటోలు దిగి వైదొలిగిన విజయసాయిరెడ్డి ఎవ్వరూ ఊహించని విధంగా ఉపరాష్ట్రపతి స్వాగత కార్యక్రమంలో పాల్గొని ఆయనను టీడీపీ ఎంపీతో కలిసి స్వాగతించడం ఏపీ రాజకీయ వర్గాల్లో ఇప్పుడు చర్చనీయాంశమైంది. విజయసాయిరెడ్డి అడుగులు ఎటువైపు పడబోతున్నాయి అనే దానిపై ఇప్పుడు హాట్ హాట్ చర్చలకు దారితీస్తోంది.



వైసీపీలో అధినేత వైఎస్ జగన్ తర్వాత నంబర్ 2 స్థాయిలో ఉన్న విజయసాయిరెడ్డి ఇటీవలే అర్ధాంతరంగా పార్టీ, ఎంపీ పదవులకు రాజీనామా చేసి వైదొలగడం అందరినీ షాక్ కు గురి చేసింది. రాజకీయాలకు ఇక దూరం అని ప్రత్యర్థులందరినీ ప్రస్తావించి రాగద్వేషాలకు అతీతంగా ఉంటానంటూ ఆయన ట్విట్టర్ లో ప్రకటించారు. అన్నట్టుగానే గత కొన్ని వారాలుగా రాజకీయ రంగంలో కనిపించలేదు.

అయితే విజయసాయిరెడ్డి ఈరోజు ఆకస్మికంగా దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈరోజు హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికే కొద్దిమంది సభ్యుల్లో విజయ సాయిరెడ్డి కూడా ఉండటం విశేషం. ఈ మధ్యాహ్నం ఆయన హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలానికి చేరుకుని ఉపరాష్ట్రపతిని ఆహ్వానించారు.తెలుగు దేశం రాజ్యసభ సభ్యుడు సాన సతీశ్ కూడా ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొనగా.. విజయ సాయిరెడ్డి అతని పక్కనే నిలబడి ఉండడం హాట్ టాపిక్ గా మారింది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే... విజయ సాయిరెడ్డికి ఈ సమావేశంలో పాల్గొనే అనుమతి ఎలా లభించింది అన్నదే. ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేసి, వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి వైదొలిగిన తరువాత ప్రోటోకాల్ హక్కులు ఇప్పుడు లేవు. అయితే, ఇప్పుడెలా ఆయన ఉపరాష్ట్రపతిని స్వాగతం పలికే అధికారిక సమావేశంలో హాజరయ్యారు? ఇదే ఇప్పుడు రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్న విషయం.రాజకీయాలకు వీడ్కోలు చెప్పినట్టు ప్రకటించిన అనంతరం.. ఈ విధంగా హై ప్రోటోకాల్ కార్యక్రమంలో విజయ హాజరవడం మారింది.

# మూడు రాజధానులపై వైసీపీ యూటర్న్ పునఃసమీక్ష?



**కర్నూలు:**వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అధికారంలో ఉన్న గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో అతి కీలకమైనది- మూడు రాజధానులు. అమరావతిని శాసన రాజధానిగా కొనసాగిస్తూనే.. విశాఖపట్నాన్ని కార్యనిర్వాహక, కర్నూలును న్యాయ రాజధానిగా బదలాయించాలని గతంలో భావించింది గానీ అది సాధ్యపడలేదు. వాస్తవ రూపాన్ని దాల్చలేదు.గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ఘోరంగా ఓటమిపాలు కావడానికి- మూడు రాజధానుల విధానం కూడా ఓ కారణమంటూ అప్పట్లో వార్తలొచ్చిన విషయ ంం తెలిసిందే. రాజధానులు చేయాలనుకున్న జిల్లాల్లో ఒక్క కర్నూలు మినహా మరెక్కడా కనీసం ఖాతా కూడా తెరవలే కపోయిందా పార్టీ. సీనియర్లు సైతం పరాజయాన్ని చవిచూశ ారు.ఈ ఓటమి నేపథ్యంలో మూడు రాజధానుల విధానాన్ని వైఎస్ఆర్సీపీ పునఃసమీక్షించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. దీనిపై తాజాగా మాజీ మంత్రి, శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడారు. ఇదే విధానాన్ని కొనసా గించడంపై ప్రతికూల వ్యాఖ్యలు చేశారు.తమ ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల విధానాన్ని తాము అనుసరించామని, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఆ నిర్ణయాన్ని తీసుకున్నామని అన్నారు. ఇప్పుడు ఇదే అంశంపై తమ విధానం ఏమిటనేది ఇప్పటికప్పుడు చెప్పలేమని, పార్టీలో చర్చించి, నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. పార్టీలో డిస్కస్ చేసి చెబుతామని వివరించారు.విశాఖపట్నం రుషికొండలో జగన్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన పర్యాటక భవనాల నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సార థ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఆరోపించడాన్ని బొత్స సత్యనారాయణ తప్పుపట్టారు.అవినీతి జరిగితే బిల్లులు ఎందుకు చెల్లించారంటూ ప్రశ్నించారు. అమరా వతిలో తాత్కాలిక భవనాలకు వేల కోట్ల రూపాయలను ఎందుకు ఖర్చు పెట్టారంటూ మండలిలో ప్రశ్నించితే- రుషికొండతో ముడిపెడుతున్నారని విమర్శించారు. ఆ భవనాల నిర్మాణంలో నిజంగా అవినీతి జరిగితే విచారణ జరిపించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు.

# రంగంలోకి మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్, మార్చి 03:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే



అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు.

ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు. ఆమె స్థానంలో మీనాక్షి నాటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే.

# రైతులకు 9 గంటల ఉచిత కరెంట్ పై మంత్రి గొట్టిపాటి సమాధానం ఇదే

**అమరావతి:** రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా... అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ శాఖకు సంబంధించి సభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సోమవారం సభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్ కు ఏడాదికి రూ.12,400 కోట్లకు పైగా వ్యయం చేస్తుందని వివరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 22,709 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి...మొత్తం 69,975 కనెక్షన్లను మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఒక్కో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కూటమి ప్రభుత్వం రూ.2.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వివరించారు.డిస్కంల్లో విద్యుత్ ఉపకరణాల ధరలు తేడా ఉండడంపై గౌరవ సభ్యులు మాట్లాడిన విషయంపై మంత్రి గొట్టిపాటి స్పందించారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిందని మంత్రి విమర్శించారు. స్థంబాలు, ట్రాన్స్ మిషన్ లైన్లను అత్యధిక ధరలకు కొనుగోలు చేయడంతో మూడు డిస్కంల పరిధిలోని ధరల్లో వ్యత్యాసం ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపకరణాల కొనుగోలు ధరల్లో మార్పులు లేకుండా స్థిరీకరిస్తున్నట్లు



స్పష్టం చేశారు.పీఎం కుసుమ్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో...రైతులకు పగటి పూట పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాలో కొన్ని ఆటంకాలు ఏర్పడిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం పీఎం కుసుమ్ పథకం ద్వారా అతి త్వరలోనే రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను నిరంతరాయంగా అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 4.50 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అవసరం అని అంచనా వేసిన మంత్రి... ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లకు మంజూరయ్యాయని తెలిపారు. మరో రెండు లక్షల కనెక్షన్లకు సంబంధించి కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్ల ప్రక్రియ మొదలు పెడుతున్నామని ఆయన తెలిపారు.అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లతో చోరీలకు అడ్డుకట్ట...రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. లో ఓల్టేజ్ తో పాటు అధిక లోడ్ సమస్యలను పరిష్కరించేందుకు మూడు డిస్కంల పరిధిలో త్వరలోనే 70 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పల్నాడు, ప్రకాశం, బాపట్ల ప్రాంతాల్లో జరుగుతున్న ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలను నిలువరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్లలో ఉండే రాగి వైరు కోసమే దొంగతనాలు జరుగుతున్నాయన్నారు.ఇకపై అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లను వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదే విధంగా ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాల విషయంలో వెంటనే కేసులు నమోదు అయ్యేలా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించామని మంత్రి గొట్టిపాటి సభకు వివరించారు.

రాబోయే వ్యవసాయ సీజన్ సమయానికి రైతులకు విద్యుత్ శాఖ పరంగా ఎటువంటి ఇబ్బందీ లేకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు.

## ‘విస్తరాకుల్లో భోజనం’ వివాదంపై క్లారిటీ ఇచ్చిన మందకృష్ణ



**విజయవాడ** :ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి వార్తల్లో నిలిచారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడి పెళ్లి రిసెప్షన్‌లో జరిగిన ఘటనపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగు తోంది. ఈ వేడుకలో రాజకీయ ప్రముఖు లందరికీ రాగి కంచాల్లో భోజనం వడ్డించగా, మందకృష్ణ మాదిగకు మాత్రమే విస్తరాకులో భోజనం ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలు వైరల్ కావడంతో, మందకృష్ణ స్వయంగా స్పందించి పూర్తి క్లారిటీ ఇచ్చారు.తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. ఈ వివాదంపై స్పందించిన ఆయన, తాను 150 మంది కార్యకర్తలతో కలిసి పెళ్లి రిసెప్షన్‌కు హాజరయ్యానని తెలిపారు. వెంకయ్య నాయుడు బయట ఉంటే స్వయంగా తనను తీసుకెళ్లి వాళ్ల మనవడికి పరిచయం చేయించి ఆశీర్వదింప చేశారని మందకృష్ణ తెలిపారు. తనకు విజయవాడలో ఒక షెడ్యూల్ ప్రకారం మీటింగ్ కు వెళ్లాల్సిన పని ఉండడంతో వీఐపీల కోసం వేచి ఉండకుండా తన కార్యకర్తలతో కలిసి భోజనం చేసి వేడుకను వీడినట్లు వివరించారు. కార్యకర్తలో కలిసి విస్తరాకుల్లో తినకపోతే నాకే అవమానం అంటూ మందకృష్ణ చెప్పుకొచ్చారు.

“నేను హడావుడిగా వెళ్లిపోయాక వీఐపీలు రాగి కంచాల్లో భోజనం చేశారు. నా తర్వాత జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకుని, నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదు. ఇది నా వ్యక్తిగత అవమానం కాదని స్పష్టం చేయా లనుకుంటున్నాను,” అని మందకృష్ణ మాదిగ చెప్పారు.ఈ వివాదంపై ఆయన క్లారిటీ ఇవ్వ డంతో ఈ వ్యవహారంలో ఆయనపై జరుగుతున్నదంతా పుకారు అని మరింత స్పష్టతకు వచ్చి ంది. తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, నిజానిజాలను తెలుసుకోవడం ముఖ్యం అని మందకృష్ణ స్పష్టం చేశారు.

## డీకే శివ కుమార్ అవినీతి.. చంద్రబాబు రేవంత్ లపై బీఆర్ఎస్ సంచలన ఆరోపణలు



**కర్ణాటక:**కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌పై ఇటీవల ఎమ్మెల్యే మునిరత్న నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. మునిరత్న, లోకాయుక్తకు రాసిన లేఖలో డీకే శివకుమార్... ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు , తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బంధువుల వద్ద కమిషన్ తీసుకొని కర్ణాటకలో కాంట్రాక్టులు ఇప్పిస్తు న్నారని పేర్కొన్నారు.ఈ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ హైకమాండ్ డీకే శివకుమార్‌పై సీరియస్‌గా ఉందని సమాచారం. అయితే ఈ ఆరోపణలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నే క్రిశాంక్ సంచలన ఆరోపణలు చేశారు.కర్ణాటకలో సొంత పార్టీ ఎమ్మెల్యేనే ఆరోపణలు చేస్తే, కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఎంక్వైరీ చేయడం లేదని మన్నే క్రిశాంక్ ప్రశ్నిస్తున్నారు. ఎవరో చనిపోతే కేటీఆర్ ఎందుకు ఈ విషయంలో విచారణ చేయమని అడగట్లేదు అని మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఈ బెంగళూర్ కాంట్రాక్టుల విషయంలో రేవంత్ రెడ్డి తన పై విచారణ చేయమని అడుగుతాడా? అని మన్నే క్రిశాంక్ ప్రశ్నించారు.కేపీసీ కంపెనీకి కర్ణాటకలో రూ. 210 కోట్ల కాంట్రాక్ట్ లభిం చిన విష యాన్ని గుర్తు చేస్తూ, కేపీసీ సీఎండీ అనిల్‌కుమార్ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవ ంత్‌రెడ్డి సోద రుడు తిరుపతిరెడ్డి మధ్య ఎలాంటి డీల్ జరిగిందన్నది వెల్లడించాలని మన్నే క్రిశ ాంక్ ప్రశ్ని ంచారు.ఈ పరిణామాలు కర్ణాటక రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. అది చంద్ర దబాబు, రేవంత్ రెడ్డికి ముడిపెట్టి బీఆర్ఎస్ సంచలన ఆరోపణలు చేసింది. మరి డీకే శివకుమార్‌పై వచ్చిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చూడాలి.

## సినిమాను చూసి ఆరేళ్ల పాపను చంపేసిన మైనర్



**మహారాష్ట్ర** :ఆరేళ్ల చిన్నారిని హత్య చేసిన ఉదంతంలో నెలకొన్న పీటముడి వీడిపోయింది. అయితే.. ఈ కేసును విచారించిన పోలీసులు సైతం షాక్ తినే అంశాలు విచారణలో వెలుగుచూశాయి. మహారాష్ట్రలోని పాలిఘర్ ప్రాంతానికి చెందిన ఆరేళ్ల బాలిక మిస్సింగ్ కేసు నమోదైంది. ఆరేళ్ల సదరు బాలిక శనివారం సాయంత్రం నుంచి కనిపించట్లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులకు బాధిత బాలికను బంధువైన పదమూడేళ్ల మైనర్ కుర్రాడు తనతో తీసుకెళుతున్న విషయాన్ని గుర్తించారు.అతడ్ని ప్రశ్నించగా పోలీసుల్ని తప్పుదారి పట్టేలా చేశారు. ఇదిలా ఉండగా.. స్థానిక శ్రీరామ్ నగర్ గుట్టలో గుర్తు తెలియని చిన్నారి డెడ్ బాడీ ఉండటం.. మిస్ అయిన చిన్నారేనని గుర్తించారు. దీంతో మరోసారి మైనర్ బాలుడ్ని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. అర్థం లేని సమాధానాలు చెప్పినప్పటికి.. చివరకు అసలు విషయాన్ని వెల్లడించారు.తన బంధువైన ఆరేళ్ల పాపను అందరూ ముద్దు చేయటాన్ని తట్టుకోలేకపోయాడు. ఈర్షకు గురైన అతడు.. బాలీవుడ్ మూవీ రామన్ రాఘవ్ మూవీలోని సీరియస్ కిల్లర్ ను స్ఫూర్తిగా తీసుకొన్నారు. చిన్నారికి మాయ మాటలు చెప్పి తనతో తీసుకెళ్లాడు. గుట్ట మీద తీసుకెళ్లి గొంతు కోసి హతమార్చాడు. ఆ తర్వాత బండరాయితో ఆమె ముఖాన్ని ఛిద్రం చేశాడు. మైనర్ బాలుడు చెప్పిన విషయాల్ని విన్న బాధిత కుటుంబం షాక్ కు గురైంది. తమతో ఉండే ఒక చిన్న పిల్లాడు ఇంత దారుణంగా చిన్నారిని హత్య చేయటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఉదంతం స్థానికంగా సంచలనంగా మారింది.

## బీఎస్పీని చీల్చే కుట్ర.. మేనల్లుడిని సాగనంపిన మాయావతి



**ఉత్తరప్రదేశ్:**‘చేసిన డ్యామేజ్ చాలు.. ఇక పార్టీ నుంచి దయచేయు’ అంటూ సొంత మేనల్లుడినే బీఎస్పీ నుంచి బహిష్కరించి షాక్ ఇచ్చింది ఆ పార్టీ అధినేత్రి మాయావతి. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తీసుకున్న ఈ సంచలన నిర్ణయం చర్చనీయాంశమైంది. తన రాజకీయ వారసుడిగా ప్రచారం సాగిన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. పార్టీలోని అన్ని పదవుల నుంచి ఆయనను తొలగించిన మరుసటి రోజునే ఈ నిర్ణయం ప్రకటించారు. ఆకాష్ ఆనంద్‌కు పార్టీ షోకాజ్ నోటీసు పంపగా ఆయన స్పందన ‘స్వార్థపూరితమైనది, అహంకారపూరితమైనది’ అని మాయావతి తీవ్రంగా విమర్శించారు.– ఆశోక్ సిద్ధార్థ్ ప్రభావంమాయావతి ప్రకటన ప్రకారం.. ఆకాష్ ఆనంద్‌పై ఇప్పటికే బహిష్కరించబడిన మామ అశోక్ సిద్ధార్థ్ ప్రభావం ఉన్నట్లు స్పష్టమైంది. “ఆకాష్ తన చర్యలపై పశ్చాత్తాపం చెంది, రాజకీయ పరిపక్వతను ప్రదర్శించాలి. కానీ ఆయన అందుకు విరుద్ధంగా మామ అశోక్ తో కలిసి పార్టీని విభజించాలని కుట్ర చేస్తున్నారు. ఇది పశ్చాత్తాపం కాదు, స్వార్థం.. అహంకారానికి నిదర్శనం” అని మాయావతి ఎక్స్‌లో పేర్కొన్నారు.– బీఎస్పీ పునాది విలువలుబాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ ఆత్మగౌరవ ఉద్యమం, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ అనుసరించిన క్రమశిక్షణా సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని, ఆకాష్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరించడం అనివార్యమైందని మాయావతి తెలిపారు. మామ అశోక్ సిద్ధార్థ్‌ను బహిష్కరించిన విధంగానే ఆకాష్ ఆనంద్ విషయంలో కూడా అదే నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీలో విభజన కుట్రఇటీవల మాయావతి, ఆకాష్ ఆనంద్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.

# రాష్ట్రంలో ఆ మూడు జిల్లాలే టాప్.. చివరి జిల్లా ఏదంటే?




**హైదరాబాద్** :దేశ అభివృద్ధి స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ) పై ఆధారపడి ఉంటుంది. జీడీపీ పెరిగితే, దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం దేశ జీడీపీపై నివేదికను విడుదల చేస్తుంది. అంతే కాకుండా రాష్ట్రాలు , జిల్లాల వారీగా కూడా కేంద్ర ఆర్థిక శాఖ నివేదికలను అందిస్తుంది. తాజాగా విడుదలైన 202223 సంవత్సరానికి సంబంధించిన నివేదికలో, తెలంగాణలో కేవలం మూడు జిల్లాలు మాత్రమే ఆర్థికంగా ముందంజలో ఉన్నట్లు వెల్లడైంది. రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాలు ఉండగా, వీటిలో మూడే అత్యుత్తమ స్థానాల్లో నిలిచాయి. 1. రంగారెడ్డి జిల్లారంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌ను చుట్టుముట్టి ఉంటుంది. ఇది ఐటీ కారిడార్‌లు (గచ్చిబౌలి, మాదాపూర్), పారిశ్రామిక ప్రాంతాలు (షామీర్‌పేట్), రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి కీలక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందింది. ఈ జిల్లా రాష్ట్ర జీడీపీ లో కీలక పాత్ర పోషిస్తుంది. జిల్లా స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీడీపీ) రూ.2.85 లక్షల కోట్లుగా ఉంది. ఇది రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించింది.2. హైదరాబాద్ జిల్లాహైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజధాని మాత్రమే కాకుండా, ఆర్థిక కార్యకలాపాల ముఖ్య కేంద్రంగా ఉంది. ఇక్కడ ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, సేవా రంగాలు అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తిలో దాదాపు 54% వాటా ఈ జిల్లాకే చెందింది. హైదరాబాద్ జిల్లా జీడీడీపీ రూ.2.30 లక్షల కోట్లుగా ఉంది, ఇది రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది.ఈ జిల్లా హైదరాబాద్ మహానగరానికి సమీపంలో ఉండి, ఐటీ, తయారీ రంగాలు, వాణిజ్య కార్యకలాపాలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఉప్పల్, కుషాయిగూడ వంటి ప్రాంతాలు దీని ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తున్నాయి. మెడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా జీడీడీపీ రూ.88,940 కోట్లుగా ఉంది, దీని వలన ఇది మూడో స్థానంలో నిలిచింది.– మిగతా జిల్లాల స్థితిగతులు:4. సంగారెడ్డి జిల్లాజీడీడీపీ: రూ. 35,717 కోట్లుకారణం: పారిశ్రామిక అభివృద్ధి , హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం.5. నల్గొండ జిల్లాజీడీడీపీ: రూ. 27,304 కోట్లుకారణం: వ్యవసాయం , చిన్న తరహా పరిశ్రమలు.– చివరి స్థానంలో ఉన్న జిల్లా:
ములుగు జిల్లాజీడీడీపీ: రూ. 3,500 కోట్లుకారణం: తక్కువ పారిశ్రామిక జిల్లా.. పరిమిత వాణిజ్య కార్యకలాపాలు.
ఈ జాబితాలో ప్రస్తావించిన టాప్ 5 జిల్లాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. మిగిలిన జిల్లాల ఆర్థిక ఉత్పత్తి వాటా గణనీయంగా తక్కువగా ఉంది. ఈ ర్యాంకులు ‘సోషియో%–%ఎకనామిక్ ఔట్‌లుక్ 2024‘ నివేదిక , ఇతర వనరుల ఆధారంగా రూపొందించబడ్డాయి.

# బార్డర్ దాటుతూ.. ఇజ్రాయెల్ కాల్పుల్లో కేరళ వాసి మృతి!

**కేరళ/తిరువనంతపురం** : జోర్డాన్ నుంచి అక్రమంగా ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించే ప్రయత్నంలో ఉన్న భారతీయుడిపై ఇజ్రాయెల్ భద్రతా దళాలు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో కేరళలోని తిరువనంతపురం జిల్లాకు చెందిన 47 ఏళ్ల థామస్ గాబ్రియేల్ ప్రాణాలు కోల్పోయారు. గాబ్రియేల్, కేరళలో రిక్షా డ్రైవర్‌గా పని చేస్తూ టూరిస్ట్ వీసాపై జోర్డాన్ వెళ్లారు. అయితే, అక్కడి నుంచి ఇజ్రాయెల్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించగా, భద్రతా సిబ్బంది కాల్పులు జరిపారు.భారత రాయబార కార్యాలయం గాబ్రియేల్ కుటుంబానికి ఈ–మెయిల్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేసింది. ఫిబ్రవరి మొదటి వారంలో టూరిస్ట్ వీసాపై జోర్డాన్ వెళ్లిన గాబ్రియేల్, అక్కడి నుంచి ఇజ్రాయెల్‌కు వెళ్లాలని యత్నించారని, అయితే ఈ విషయం తమకు తెలియదని ఆయన కుటుంబ సభ్యులు



తెలిపారు.ఫిబ్రవరి 10న భద్రతా దళాలు గాబ్రియేల్‌ను ఆపేందుకు ప్రయత్నించగా, ఆయన సహకరించలేదని, అందుకే కాల్పులు జరపాల్సి వచ్చిందని ఈ–మెయిల్‌లో పేర్కొన్నారు. తలలో బుల్లెట్ తగిలి అక్కడికక్కడే మరణించారని, అనంతరం ఆయన మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. అయితే, ఏ ఆస్పత్రిలో ఉంచారనే విషయం తెలియజేయలేదని భారత రాయబార కార్యాలయం పేర్కొంది.గాబ్రియేల్ చివరిసారిగా ఫిబ్రవరి 9న కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారని, అప్పటి నుంచి ఎలాంటి సంబంధం లేకుండా పోయిందని ఆయన బంధువులు తెలిపారు. “అతను సురక్షితంగా ఉన్నాడని అనుకున్నాం. కానీ, అకస్మాత్తుగా కాల్ చేసి కట్ చేశాడు. ఆ తర్వాత నుంచి ఎలాంటి సమాచారమూ లేదు,” అని వారి కుటుంబ సభ్యుడు తెలిపారు.జోర్డాన్‌లోని భారత రాయబార కార్యాలయం ట్విట్టర్ ద్వారా, “దురదృష్టవశాత్తు ఒక భారతీయుడు ఈ ఘటనలో మృతిచెందాడు. మృతదేహాన్ని చేస్తున్నాం” అని పేర్కొంది.

# మండలిలో రుషికొండ... ఢీ అంటే రెడీ!



**విశాఖ** :శాసనమండలిలోనే బడ్జెట్ సమావేశాలు రాజకీయ రచ్చను రేపుతున్నాయి. మండలిలో వైసీపీ తరపున లీడర్ ఆఫ్ అపోజిషన్ గా సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనా రాయణ ఉన్నారు. ఆయన అధికార టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని తనదైన అనుభవంతో ఇరుకున పెడుతున్నారు.ఇదిలా ఉంటే సోమవారం జరిగిన మండలి సమావేశంలో విశాఖ రుషికొండ భవనాల వ్యవహారం మీద అధికార విపక్షాల మధ్య మాటల మంటలే చెలరేగాయి. ఏపీలో అమరావతి రాజధాని ప్రాం తంలో తాత్కాలిక భవనాలకు పెద్ద ఎత్తున ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేశారని వైసీపీ ఎమ్మెల్సీలు విపర్శించారు. దాంతో అధికార కూటమి నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది విశాఖలో రుషికొండ భవనాలకు ప్రజా ధనం దుర్వినియోగం చేయలేదా అని కూటమి పక్షం నుంచి విమర్శలు వచ్చాయి. దానికి బొత్స బదులిస్తూ రుషికొండ భవనాల విషయంలో అవినీతి జరిగింది అన్నది కనుక ఉంటే సమగ్రమైన విచారణ జరిపించాలని సవాల్ చేశారు. తప్పు ఎవరు చేసినా ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని ఆయన కోరారు. అంతే తప్ప రుషికొండ మీద అవినీతి అని చెప్పడం బురద జల్లి పోవడమేంటి అని ఆయన నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భవనంగా దానిని నిర్మించామని కూటమి ప్రభుత్వం దానిని వాడుకోలేకపోతోందని బొత్స ఎద్దేవా చేశారు. రుషికొండ మీద పర్యావరణం దెబ్బ అని అంటున్నారని అంతకు ముందు అక్కడ టూరిజం వారి హరితా భవనాలు కట్టించలేదా అని ప్రశ్నించారు. రుషికొండ భవనాలను నిర్మించిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించారని ఆయన ప్రశ్నించారు.దానికి మంత్రి అచ్చెన్నాయుడు బదులిస్తూ రుషికొండ భవనాలకు చెల్లింపు కాదని అదే కాంట్రాక్టర్ వేరే పనులు చేసినందున వాటికి మాత్రమే వంద కోట్లు చెల్లించామని చెప్పారు. తమది కక్ష సాధింపు ప్రభుత్వం కాదని అందుకే వైసీపీ హయాంలో నిర్మాణాలు చేసినా బిల్లులు చెల్లించామని అన్నారు.ఇదిలా ఉంటే అమరావతి సచివాలయం ఇతర భవనాలు తాత్కాలికమైనవి అని వాటి కోసం అప్పట్లో 10 లక్షల కోట్ల రూపాయలు చెల్లించి కట్టడం ప్రజా ధనం వృధా కాదా అని బొత్స ప్రశ్నించారు. తాత్కాలిక భవనాలు అని ఎవరు చెప్పారని కూటమి సభ్యులు నిలదీశారు. ఈ రోజున కూటమి ప్రభుత్వం శాశ్వత భవనాలు వేరే చోట టెండర్లు పిలిచినపుడు ఇవి తాత్కాలికమైనవి అవుతాయి కదా మీరే అంతా చేస్తూ చెబుతూ మమ్మల్ని అంటారేమిటి అని బొత్స అన్నారు.
ఈ భవనాలూ ఉంటాయి ఆ భవనాలూ ఉంటాయి. రెండూ ప్రభుత్వానివే రెండూ శాశ్వతమైనవే అని కూటమి నుంచి మంత్రులు బదులిచారు. పెద్ద ఇల్లు చిన్న ఇల్లు మాదిరిగా ఇన్ని కట్టడాలూ ఇన్ని భవనాలూ అవసరమా అని బొత్స నిలదీశారు. ఈ విధంగా ప్రభుత్వం ప్రజల సొమ్ము విచ్చలవిడిగా ఖర్చు చేయడం భావ్యమా అని కూడా ప్రశ్నించారు. మరి ప్రజా వేదిక ప్రజల సొమ్ముతో కట్టినదే కదా దానిని ఎందుకు కూల్చారు అని టీడీపీ ఎమ్మెల్సీ అనూరాధ విపక్ష వైసీపీని ప్రశ్నించారు. ఇలా సభలో బడ్జెట్ మీద చర్చ కంటే ఇతర అంశాలు రాజకీయ ప్రస్తావనలు సవాళ్ళు ప్రతిసవాళ్ళ మీదనే చర్చ సాగడం విశేషం.మరో వైపు చూస్తే సభ నుంచి బయటకు వచ్చిన బొత్స మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమాధానాలు చెప్పలేక మండలిలో కుప్పిగంతులు వేసిందని విమర్శించారు. అవినీతి చేశామని వైసీపీ ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారని దేని విషయంలో అవినీతి జరిగిందో విచారణ జరిపించడంలో ఎందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు వెనకంజ వేస్తున్నారని ప్రశ్నించారు. తాము ప్రజల పక్షంగా ఉంటామని సభలో కూటమి సర్కార్ విధానాలను ఎండగడతామని స్పష్టం చేశారు. చట్ట సభలను రాజకీయాల కోసం కూటమి ప్రభుత్వ పెద్ద వినియోగించుకోవాలని చూస్తే తాము వారిని నిలువరిస్తామని ఆయన అన్నారు.

# గెలుపు బాటలో ఆలపాటి.. వైసీపీని నమ్మి మునిగిన కేఎస్!

**కృష్ణా** :కూటమిని నమ్మి రంగంలోకి దిగిన వారు ఒకరు.. వైసీపీ నమ్ముకుని పోరుబాట పట్టిన వారు మరొకరు. ఇప్పుడు ఫలితం చూస్తే.. కూటమికే అనుకూలంగా ఉండడంతో వైసీపీని నమ్ముకుని రంగంలోకి దిగిన నాయకుడు.. ఈసురోమం టునా ్నడు. ఇదీ.. తాజాగా ఏపీలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తెరమీదకు వచ్చిన అంశం. రెండు గ్రాడ్యుయేట్ స్థానాల్లో ఒకటి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో ఉంది. ఈ నియోజకవర్గంలో కూటమి తరపున మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేశారు. తాజాగా ఆయన ఫామ్‌లో ఉన్నారు. బలమైన ఓట్లతో దూసుకుపోతున్నారు.ఇక, పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానంలో పోటీ ఉన్న మరో బలమైన నాయకుడు కేఎస్ లక్ష్మణరావు. ఈయన వైసీపీ అండతో రంగంలోకి దిగారు. కానీ, ఈయన పరిస్థితి డోలాయమానంలో పడిపోయింది. వాస్తవానికి వైసీపీ అండగా ఉండకపోతేనే.. ఆయనకు మేలు జరిగి ఉండేదేమో.. అన్న కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ స్థానంలో జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియంలో 28 టేబుళ్ళ లో మొదటి రౌండులో 28,312 ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యే సమయానికి చెల్లుబాటు




అయిన ఓట్లు 25242గా తేలగా.. చెల్లని ఓట్లు 3070గా తేల్చారు.వీరిలో కూటమి తరపున పోటీలో ఉన్న అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ 17,194 ఓట్లు కైవసం చేసుకున్నారు. ఇక, వైసీపీ మద్దతుతో రంగంలోకి దిగిన పిడిఎఫ్ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావు 7214 ఓట్లతో చాలా వెనుక బడ్డారు. ప్రధాన అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, కేఎస్ లక్ష్మణ రావు మధ్య 9980 ఓట్ల వ్యత్యాసం ఉండడంతో ఆలపాటి విజయం నల్లేరుపై నడకే అన్నట్టుగా పరిస్థితి మారింది. అంతేకాదు.. వైసీపీ మద్దతు కారణంగానే లక్ష్మణరావు వెనుకబడ్డారా? అనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతుండడం గమనార్హం. కాగా.. తుది ఫలితం వెల్లడించేందుకు సమయం ఉంది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# వరంగల్ ఎయిర్ పోర్ట్ కు బీఆర్ఎస్ సహకరించలేదు.. బాంబుపేల్చిన రామ్మోహన్ నాయుడు!



భారత పౌర విమానయాన శాఖ గత వారం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండవ విమానాశ్రయాన్ని కేటాయిస్తూ.. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న వరంగల్ ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనను చివరకు ఆమోదించింది. ఈ విషయాన్ని పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు మీడియాకు వెల్లడించారు.ఈ సందర్భంగా కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సహకరించలేదని, భూసేకరణకు సహాయపడలేదని వెల్లడించారు.తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా గత ప్రభుత్వ వైఖరి ఉందని ఆయన దుయ్యబట్టారు..“వరంగల్ ఎయిర్ పోర్టుపై కాంగ్రెస్, బీజేపీ ఎవరైనా క్రెడిట్ తీసుకోవచ్చు, కానీ ప్రజలకు వాస్తవం తెలియాలి. వరంగల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ ఆ ప్రాంతం యొక్క చారిత్రాత్మక ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. విమానాశ్రయాల ప్రాధికార సంస్థ దీన్ని అభివృద్ధి చేస్తుంది. మేము దీనిని 2.5 సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం” అని మంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు.కొంతమంది బీఆర్ఎస్ నేతలు వరంగల్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌కు క్రెడిట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న వేళ.. సంబంధిత కేంద్రమంత్రి అసలు నిజాన్ని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా వ్యవహ రించిన విషయాన్ని ఆయన స్పష్టంగా బయటపెట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గతంలో ఉడాన్ స్కీమ్ కింద మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నప్పటికీ, అప్పటి రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందలేదు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. పెద్ద విమానాలు ల్యాండ్ కావడానికి అదనంగా 280 ఎకరాలు కేటాయించాలని గత ప్రభుత్వాన్ని కోరినా వారు పట్టించుకోలేదన్నారు.జ్యోతిరాదిత్య సింధియా ఎంత కోరినా ల్యాండ్ ఇవ్వలేదని .. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన సహకారం.. కదలిక రాలేదని రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కూడా ఇవ్వలేదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇదే విషయం సూచిస్తే నవంబర్ లో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చి భూమి కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం ఈ ఎయిర్‌పోర్ట్‌ను ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. టెర్మినల్ బిల్డింగ్ డిజైన్ కాకతీయుల గొప్ప చరిత్రను ప్రతిబింబించేలా రూపొందించనున్నారు.వరంగల్ ఎయిర్ పోర్ట్ జాప్యంపై రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా ఉదారంగా, రాజనీతిజ్ఞతతో వ్యవహరించారని రామ్ మోహన్ నాయుడు అన్నారు. “నేను బాధ్యతలు స్వీకరిస్తున్నప్పుడు, చంద్రబాబు గారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండింటిని సమానంగా చూడాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. దానికి అనుగుణంగా, తెలంగాణ ప్రజల కోరిక అయిన వరంగల్ ఎయిర్‌పోర్ట్‌ను మంజూరు చేశాం,” అని నాయుడు తెలిపారు.


# కాంగ్రెస్ మహిళా నేత హిమాని కేసులో షాకింగ్ ట్విస్ట్.. నిందితుడు ఎవరంటే?

**హర్యానా :**హర్యానాలో కాంగ్రెస్ మహిళా నేత హిమాని నర్వాల్ దారుణ హత్యకు గురవడం తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ హత్య కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, హిమాని హత్య కేసులో సోమవారం ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు ఢిల్లీకి చెందిన వ్యక్తిగా గుర్తించబడగా, అతడు హిమాని సన్నిహితుడు అని పోలీసులు అనుమానిస్తున్నారు.– హిమాని హత్య కేసులో కీలక మలుపుహిమాని నర్వాల్ హత్య కేసులో అరెస్టయిన నిందితుడి వివరాలను పోలీసులు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. అయితే, అతని వద్ద నుంచి హిమాని మొబైల్ ఫోన్, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు విచారణలో నిందితుడు హిమాని స్నేహితుడిగా, అత్యంత సన్నిహితుడిగా ఉన్నట్టు తేలింది. అంతేకాదు అతడు హిమాని నివాసానికి సమీపంలోనే ఉంటున్నాడని సమాచారం. హిమాని అతడిని బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసిందని కొన్ని ఆరోపణలు కూడా వెలువడుతున్నాయి. ఈ అంశంపై మరింత సమాచారం కోసం దర్యాప్తు కొనసాగుతోంది. హత్యకు దారితీసిన ఘటనహిమాని నర్వాల్ గత శనివారం హత్యకు



గురయ్యారు. హత్య అనంతరం దుండగులు ఆమె మృతదేహాన్ని సూట్ కేసులో మూటగట్టి ఓ నిర్మానుష ప్రాంతంలో పడేశారు. రోహతక్ జిల్లాలోని సంప్లా బస్టాండ్ సమీపంలో ఓ అనుమానాస్పదమైన సూట్ కేసు కనపడటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసును పరిశీలించగా, అందులో హిమాని మృతదేహం బయటపడింది. మృతదేహంపై గాయాలున్నాయని, ప్రత్యేకించి మెడపై గాయాలు ఉన్నాయని పోలీసులు గుర్తించారు. దీంతో, ఇది హత్యేనని స్పష్టమైంది.– హిమనీ తల్లి సంచలన ఆరోపణలు హిమాని నర్వాల్ గతంలో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రలో చురుగ్గా పాల్గొన్నారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో పదేళ్లుగా సేవలందించినట్లు తెలిసింది. హిమాని హత్యపై ఆమె తల్లి సవిత తీవ్ర ఆరోపణలు చేశారు. తన కూతురు కాంగ్రెస్‌లో ఎదుగుదలను తట్టుకోలేక కొందరు నేతలే హత్య చేయించారని ఆమె ఆరోపించారు. పార్టీలో కొంతకాలంగా గొడవలు, వాగ్వాదాలు జరుగుతున్నాయని, తన కూతురు తనతో చెప్పేదని తెలిపారు. హిమాని హత్యపై న్యాయం జరిగే వరకు ఆమె అంత్యక్రియలు చేయనని తల్లి స్పష్టం చేశారు.– దర్యాప్తు వేగవంతంహిమాని నర్వాల్ హత్య కేసును వీలైనంత త్వరగా ఛేదించేందుకు పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. సంప్లా డీఎస్పీ రజనీష్ కుమార్ మాట్లాడుతూ, బాధితురాలి కుటుంబం ఢిల్లీలో ఉండగా, హిమాని ఒంటరిగా హర్యానాలో ఉంటున్నారని వెల్లడించారు. ఈ హత్య కేసులో మరిన్ని నిజాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.హిమాని హత్య కేసు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపుతోంది.

# చరిత్రలో తొలిసారి చంద్రుడిపై ఒక ప్రైవేటు సంస్థ ల్యాండర్




**అమెరికా:**చంద్రుడిపై ఒక ప్రైవేటు సంస్థ సొంతంగా కాలు మోసింది. ప్రపంచ చరిత్రలో తొలిసారి చోటు చేసుకున్న ఈ ఘటనతో అంతరిక్ష ప్రయోగాలు.. మరీ ముఖ్యంగా చంద్రుడి మీద ఆవాసానికి జరుగుతున్న ప్రయత్నాల్లో మరో ముందడుగు పడినట్లుగా చెప్పాలి. అమెరికాకు చెందిన ఫైర్ ఫ్లై ఏరో స్పేస్ సంస్థకు చెందిన ‘బ్లూ ఘోస్ట్’ ల్యాండర్ ఆటోపైలట్ విధానంలో చంద్రుడిపై నెమ్మదిగా ల్యాండ్ అయ్యింది.చంద్రుడి ఈశాన్య కొనవైపు.. పురాతన అగ్నిపర్వత సానువుల్లో దీన్ని ల్యాండ్ చేసినట్లుగా చెబుతున్నారు. దశాబ్ద కాలం క్రితం పుట్టిన ఈ అంకుర సంస్థ తాజాగా హిస్టరీ క్రియేట్ చేసిందని చెప్పాలి. బ్లూ ఘోస్ట్ ల్యాండింగ్ లో పలు గండాల్ని తప్పించుకున్నట్లుగా ఫైర్ ఫ్లై ఏరో స్పేస్ సంస్థ చీఫ్ ఇంజనీర్ విల్ కోగన్ వెల్లడించారు. ఇప్పటివరకు పలు దేశాలకు చెందిన ప్రైవేటు సంస్థలు చంద్రునిపై ల్యాండర్లను దింపే విషయంలో ప్రయత్నించి ఫెయిల్ అయ్యాయి.ఆదుపు తప్పటం.. క్రాష్ ల్యాండింగ్.. కూలిపోవటం.. ఒరిగిపోవటం లాంటి అపశ్రుతులతో ఇంతకాలం చంద్రుడి మీద ఒక ప్రైవేటు సంస్థకు చెందిన ల్యాండర్ సేఫ్ గా ల్యాండ్ అయిన పరిస్థితి లేదు. అందుకు భిన్నంగా తాజాగా ఒక ప్రైవేటు సంస్థ ఈ ఘనతను సాధించటం విశేషం. మరో ఆసక్తికరమైన విషయం ఏమంటే.. ప్రపంచంలో ఎన్నో దేశాలు ఉన్నప్పటికి చంద్రుడిపై విజయవంతంగా ల్యాండర్ ను దించిన దేశాల జాబితా కూడా పరిమితమే. ఆ ఘనతను సాధించిన దేశాల్లో అమెరికా.. రష్యా.. చైనా.. భారత్.. జపాన్ లు మాత్రమే ఉన్నాయిఇంతకూ చంద్రుడిపై ల్యాండ్ అయిన ల్యాండర్ కు పెట్టిన బ్లూ ఘోస్ట్ పేరులో విశేషం ఏమిటన్నది చూస్తే.. అమెరిరకాలో అరుదైన పేడ పురుగు జాతి అయిన బ్లూ ఘోస్ట్ పేరును పెట్టారు. చంద్రుడిపై ల్యాండ్ అయిన అరగంటకే తాను ల్యాండ్ అయిన పరిసరాల ఫోటోల్ని తీసి అమెరికాలోని ఆస్టిన్ నగరంలో ఉన్న సంస్థ మిషన్ కంట్రోల్ కేంద్రానికి పంపింది. నాలుగు కాళ్ల ఈ ల్యాండర్ ఎత్తు 2 మీటర్లు కాగా వెడల్పు 3.5 మీటర్లు.జనవరి 15న ఫ్లోరిడాలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి దీన్ని ప్రయోగించారు. చంద్రుడిపై ధూళిని ఈ ల్యాండర్ పరీక్షించనుంది. పది అడుగుల లోతు రంధ్రం చేసి అక్కడి మట్టిని పరిశీలించనుంది. నాసా వ్యోమగాముల స్పేస్ సూట్ పై పేరుకుపోయే చంద్రధూళిని దులిపేసే పరికరం పని తీరును కూడా అక్కడ టెస్టు చేశారు.ఇదిలా ఉండగా.. ఈ గురువారం ఇంట్యూటివ్ మెషీన్స్ సంస్థకు చెందిన నాలుగు మీటర్లు ఎత్తైన ల్యాండర్ ను ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. దక్షిణ ధ్రువానికి వంద మైళ్ల దూరంలో దీన్ని ల్యాండ్ చేయాలని భావిస్తున్నారు. గత ఏడాది ఇదే ప్రాంతంలో ఒక ల్యాండర్ ను విజయవంతంగా దించినా.. ఆ క్రమంలో ఒక కాలు విరగటంతో అది నిరుపయోగంగా మారింది. రెండేళ్ల క్రితం ఈ సంస్థ ఒక ల్యాండర్ ను ప్రయోగించినా అది వేగంగా ఢీ కొని చంద్రునిపై కూలిపోయింది. జపాన్ కు చెందిన ఐస్పేస్ సంస్థ ల్యాండర్ కూడా త్వరలో చంద్రుడిపై ప్రయోగానికి సిద్ధమవుతోంది.

# “జనాలు అడుక్కోవడానికి అలవాటు పడ్డారు”

**మధ్యప్రదేశ్:**అక్కడితో కూడా ఆగకుండా.. ఇలా అడుక్కునేం దుకు అలవాటు పడిన వారిపైక్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టం తేవాల్సిన అవసరం

దేశంలోని ప్రజలు అడుక్కోవడానికి అలవాటు పడ్డారంటూ... కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత మధ్యప్రదేశ్ పంచాయతీ, గ్రామాణభి వృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ప్రహ్లాద్ సింగ్ తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇచ్చింది తీసుకోరు. ఇంకాకావాలి.. ఇంకా కావాలని దురాశకు పోతారు. ప్రభుత్వం నుంచి ప్రతీదీ అడుక్కోవడానికి అలవాటుపడుతున్నారు అని ఆయన వ్యాఖ్యానించా రు. అంతేకాదు.. ఇలా అడుక్కునే లక్షణం మానుకోవాలని గీతోపదేశం చేశారు. అక్కడితో కూడా ఆగకుండా.. ఇలా అడుక్కునేం దుకు అలవాటు పడిన వారిపైక్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టం తేవాల్సిన అవసరం ఉందన్నారు.హామీలు అమలు చేయమన్నందుకు..గత ఏడాది జరిగిన మధ్య ప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ విజయం దక్కించుకుంది. ఈ క్రమంలో బీజేపీ నాయకులు పలు హామీలు గుప్పించారు. అయితే.. కొన్నింటిని అమలు చేసినా.. చాలా వరకు పెండింగులో ఉండిపోయాయి. ఈ నేపథ్యంలో తాజాగా మంత్రి ప్రహ్లాద్ సింగ్.. రత్నగిరి జిల్లా సుథలియా టౌన్‌లో పర్యటించారు. ఈ నేపథ్యంలో స్థానిక విపక్ష నాయకులతో



కలిసి ప్రజలు ఆయనను ఎన్నికల హామీలపై ప్రశ్నించారు. అదేవిధంగా రహదారుల దుస్థితిని కూడా ప్రశ్నించారు. తమకు ఇస్తామన్న ఉచిత గ్యాస్ ఎప్పటి నుంచి ఇస్తారని, రోడ్లను ఎప్పుడు బాగు చేస్తారని మహిళలు నిలదీశారు. అప్పుడు మౌనంగా వెళ్లిపోయిన మంత్రి.. తర్వాత.. నిప్పులు చెరిగారు.అనంతరం.. రాణి అవంతి బాయ్ లోధి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. ప్రజలకు అడుక్కోవడం అలవాటైపోం ఐందన్నారు. కష్టపడి సంపాయించుకుంటే.. ప్రభుత్వాల నుంచి అడుక్కో వడం తగ్గుతుందన్నారు. అంతేకాదు.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనుల నుంచి వీరు పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ప్రజలకు తీసుకోవడమే తెలుస్తోందని.. ఇవ్వడం చేతకావడం లేదని విమర్శలు గుప్పించారు. ఇవ్వడం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు.అడుక్కోవడం కాదు.. ఇవ్వడం నేర్చుకోండి అని సూత్రీకరించారు.అయితే.. ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాల నుంచి తీవ విమర్శలు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన మధ్య ప్రదేశ్ ప్రభుత్వం మంత్రి వ్యాఖ్యలు వ్యక్తిగత మని.. అవి బీజేపీకి, ప్రభుత్వానికి సంబంధించినవి కావని వివరణ ఇచ్చింది. అంతేకాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చేందుకు తాము కృత నిశ్చయంతో ఉన్నామని స్పష్టం చేసింది.

## ఏపీలో భవన నిర్మాణదారులకు గుడ్ న్యూస్..!

# సెల్ఫ్ డిక్లరేషన్ తోనే




**అమరావతి:**ఏపీలో భవన నిర్మాణదారులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతుల కోసం గతంలో టౌన్ ప్లానింగ్ అధికారుల చుట్టూ తిరిగి లంచాలు సమర్పిం చుకునే పరిస్థితికి చెక్ పెట్టేందుకు వేగంగా చర్యలు తీసుకుంటున్న మున్సిపల్ శాఖ ఈ మేరకు కీలక అడుగు వేసింది. భవన నిర్మాణ దారుల కోసం కొత్త సాఫ్ట్ వేర్ ను అందుబాటులోకి తెచ్చింది. అంతే కాదు ఇందులో భవన నిర్మాణదారులకు ఆటోమేటిక్ అనుమతుల కోసం అవకాశం కల్పిస్తోంది.రాష్ట్రంలో ఇకపై 18 మీటర్ల ఎత్తు లోపు నిర్మించే భవనాలకు స్వీయ ధ్రువీకరణ పత్రం సరిపోతుందని మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ ఇవాళ ప్రకటించారు. ఈ మేరకు కొత్తగా అందుబాటులోకి తెచ్చిన సాఫ్ట్ వేర్ లో ఆప్షన్ ఇచ్చినట్లు ప్రకటన విడుదల చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులతో సంబంధం లేకుండా సరైన పత్రాలు సమర్పిస్తే ఆటోమెటిక్ గా అనుమతులు పొందవచ్చని మున్సిపల్ మంత్రి తెలిపారు.వాస్తవానికి గత నెలలోనే దీనికి సంబంధించిన జీవో జారీ చేసినా, సాంకేతిక కారణాలతో కొత్త విధానం అందుబాటులోకి రాలేదు.ఇప్పుడు కొత్త సాఫ్ట్ వేర్ అందుబాటులోకి రావడంతో.. రిజిస్టర్డ్ ఇంజినీర్లు,ఆర్కిటెక్ట్ లు యజమానుల సమక్షంలో ఆన్ లైన్ లో సెల్ఫ్ సర్టిఫికేషన్ ఇస్తే చాలని మున్సిపల్ మంత్రి తెలిపారు. భవన నిర్మాణ అనుమతులను త్వరితగతిన జారీ చేసేలా ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చింది. అందుబాటులోకి వచ్చింది.

# తణుకులో అఘోరీ హల్ చల్ మహిళలతో అసభ్య ఛాటింగ్ చేసిన వ్యక్తిని..!



**గోదావరి జిల్లా :**తెలుగు రాష్ట్రాల్లో విస్తృత పర్యటనలు చేస్తూ హంగామా చేస్తున్న లేడీ అఘోరీ ఇవాళ ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో హల్ చల్ చేసింది. రాజేష్ నాథ్ అనే వ్యక్తి మహిళలతో అసభ్య ఛాటింగ్ చేస్తున్నాడన్న ఆరోపణలు చేస్తూ ఆయన ఇంటి ముందు నిరసనకు దిగింది. అక్కడితో ఆగకుండా అతన్ని అరెస్ట్ చేయాల్సిందేనంటూ అక్కడికి చేరుకున్న పోలీసులపై ఒత్తిడి చేస్తూ ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.రాజేష్ నాథ్ అనే వ్యక్తి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని అఘోరీ ఆరోపించింది. ఈ క్రమంలో అతనిపై తీవ్ర వ్యాఖ్యలు కూడా చేసింది. ఈ మేరకు మహిళలు తనకు ఫిర్యాదు చేశారని తెలిపింది. అఘోరి మహిళలతో అసభ్యకరంగా చాటింగ్ చేసిన చాట్ తన దగ్గర ఉందని వెల్లడించిన అఘోరీ..పలువురు మహిళలు సైతం సెల్ఫీ వీడియోలు తీసి తనకు పంపించాలని కోరింది. దీంతో అఘోరీని నియంత్రించడం పోలీసులకు ఇబ్బందికరంగా మారింది.రాజేష్ నాథ్ పై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని, లేదా అతన్ని చంపుతానని లేదా తాను అయినా చస్తానంటూ అఘోరీ రెచ్చిపోయింది. అనంతరం తణుకు పట్టణ పోలీస్ స్టేషన్లో రాతపూర్వకంగా అతనిపై ఫిర్యాదు చేసింది. అనంతరం అఘోరి ఒంటిపై పెట్రోల్ పోసు కొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. దీంతో పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. కొద్దిసేపు పోలీసులు, మహిళా అఘోరి నాగసాధుకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఆమెను అక్కడి నుంచి పంపేశారు. అఘోరీ ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ఉత్తరాంధ్ర టీచర్స్ పోరులో కూటమికి షాక్ పీఆర్టీయూ ముందంజ..!



**ఉత్తరాంధ్ర:**ఏపీలో తాజాగా రెండు గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు మరో టీచర్స్ కోటా ఎమ్మెల్సీ ఎన్నిక కూడా జరిగింది. ఇందులో కృష్ణా-గుంటూరు, గోదావరి జిల్లాల గ్రాడ్యు యేట్ కోటా ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం కూడా ఉంది. ఈ మూడు సీట్లకు ఇవాళ ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఇందులో తక్కువ ఓట్లు ఉన్న ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఇందులో కూటమికి తొలి రౌండ్ లో ఎదురుదెబ్బ తగిలింది.ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థిగా గాదె శ్రీనివాసులు నాయుడు, కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థిగా పాకలపాటి రఘువర్మ, పీడీఎఫ్ అభ్యర్థిగా విజయగౌరి పోటీ చేశారు. ఈ ముగ్గురి మధ్య జరిగిన త్రిముఖ పోటీలో గాదె శ్రీనివాసులు నాయుడు ముందున్నారు. తొలి రౌండ్ ఓట్ల లెక్కింపులో ఎవరికీ గెలిచేంత ఆధిక్యం రానప్పటికీ శ్రీనివాసులు నాయుడు మాత్రం తన సమీప ప్రత్యర్థి, కూటమి అభ్యర్థి అయిన రఘువర్మ కంటే 400 ఓట్లకు పైగా ఆధిక్యం అందుకున్నారు.“ఏపీలో మరో ఎమ్మెల్సీ పోరు-మండలి నోటిఫికేషన్ జారీ..”మొత్తం 20783 ఓట్లకు పోలింగ్ జరగగా.. ఇందులో 19813 ఓట్లు చెల్లేవిగా గుర్తించారు. ఇందులో తొలి రౌండ్ ఓట్ల లెక్కింపులో గాదె శ్రీనివాసులు నాయుడికి 7210 ఓట్లు రాగా.. కూటమి బలపరచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు 6835 ఓట్లు వచ్చాయి. మూడో స్థానంలో ఉన్న పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరికి 5810 ఓట్లు వచ్చాయి. దీంతో ఫలితం రెండో రౌండ్ లోనే తేలనుంది. మొత్తం లెక్కిస్తున్న ఓట్లలో 2.3 శాతం చెల్లనివిగా తేలడం విశేషం.

# పీవీ సునీల్ సస్పెన్షన్ ఆర్ఎస్ ప్రవీణ్, పీవీ రమేశ్ కీలక వ్యాఖ్యలు..!

**అమరావతి:**ఏపీలో వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ ఛీఫ్ గా పనిచేసిన పీవీ సునీల్ కుమార్ ను కూటమి ప్రభుత్వం తాజాగా సస్పెండ్ చేసింది. ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా విదేశీ పర్యటనలు చేసారన్న ఆరోపణలపై క్రమశిక్షణా ఉల్లంఘన కింద ఆయన్ను సస్పెండ్ చేశారు. దీంతో డీఐజీ స్థాయి అధికారిని ఇలా సస్పెండ్ చేయడంపై మాజీ అఖిల భారత సర్వీసు అధికారుల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఐఏఎస్ పీవీ రమేశ్ తో పాటు పలువురు దీనిపై స్పందించారు.సునీల్ కుమార్ పర్మిషన్ లేకుండా విదేశాలకు వెళ్లారని చెప్పడం కోడి గుడ్డు మీద ఈకలు పీకడమే? డీఐజీ కాకుండా అడ్డుకునేందుకే పీవీ సునీల్ కుమార్ ను ఇలా కూటమి ప్రభుత్వం సస్పెండ్ చేసిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆయన సెలవు తీసుకున్నప్పుడు ఈ విషయం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ఆయనేమీ మీలా డిప్లమోటిక్ పాస్ పోర్టుతో ప్రజల డబ్బుతో విదేశాలకు వెళ్లలేదు కదా అని విమర్శలు గుప్పించారు. ఈ రూల్ మిగతా వారికి కూడా అమలు చేస్తే సగం మంది సస్పెండ్ అవుతారన్నారు. అక్కడితే ఆగకుండా చంద్రబాబు, లోకేష్ దావోస్ టూర్ పైనా ప్రవీణ్ కుమార్ ప్రశ్నలు గుప్పించారు.నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడే అధికారులను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలి. అటువంటి నేరాలకు పాల్పడే అధికారులను తగిన ప్రక్రియ తర్వాత సర్వీసు నుండి తొలగించాలి. తన సొంత భార్యపై తీవ్రమైన నేరాలు చేసిన అధికారిపై సెషన్స్ కోర్టులో విచారణ జరుగుతోంది. రాజకీయ ప్రోత్సాహం కారణంగామరోవైపు ఏపీలో మాజీ సీనియర్ ఐఏఎస్ పీవీ రమేశ్ మాత్రం పీవీ సునీల్ అరెస్టుపై భిన్నంగా స్పందించారు. నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడే అధికారులను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. అటువంటి నేరాలకు పాల్పడే అధికారులను తగిన ప్రక్రియ తర్వాత సర్వీసు నుండి తొలగించాలన్నారు. తన సొంత భార్యపై తీవ్రమైన నేరాలు చేసిన ఐపీఎస్ అధికారిపై సెషన్స్ కోర్టులో విచారణ జరుగుతోందని, రాజకీయ ప్రోత్సాహం కారణంగా ఆయన పదవిలో కొనసాగారని గుర్తుచేశారు.



# రోహిత్ లావుగా ఉంటాడు.. కాంగ్రెస్ మహిళా నేత షాకింగ్ కామెంట్




ఇంటర్నెట్ డెస్క్: కాంగ్రెస్ మహిళా నేత, అధికారిక ప్రతినిధి షామా మొహమ్మద్.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను శరీరాకృతిని విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కాంట్రవర్సీకి తెరలేపాయి. బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టడంతో కాంగ్రెస్ చిక్కుల్లో పడినట్లైంది. ఈ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదన్న హస్తం పార్టీ.. .ఆ మహిళా నేతను తన పోస్టు డిలీట్ చేయాలని సూచించింది కాంగ్రెస్ నేత షామా మొహమ్మద్ అకస్మాత్తుగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను టార్గెట్ చేస్తూ పోస్టు పెట్టారు. "రోహిత్ శర్మ ఓ క్రీడాకారుడిలా కాకుండా లావుగా ఉంటాడు. అతడు కచ్చితంగా బరువు తగ్గాలి. అసలేమాత్రం ఆకట్టుకునేలా ఉండని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్కరే" అంటూ పరుష వ్యాఖ్యలు చేశారు.ప్రజలకు అడుక్కోవడం అలవాటైంది: కేంద్ర మాజీ మంత్రిఈ వ్యాఖ్యలు క్షణాల్లో వైరల్ కావడంతో బీజేపీ నేతలు ఆమెపై విమర్శలు గుప్పించారు. రోహిత్ ప్రపంచస్థాయి క్రీడాకారుడు అంటూ మద్దతుగా నిలిచారు. అయితే, షామా మాత్రం తన కామెంట్స్‌ను గట్టిగా సమర్థించుకున్నారు. "మునుపటి టీమిండియా కెప్టెన్లతో పోలిస్తే రోహిత్‌కు అంతటి ప్రపంచస్థాయి ఏముంది? అతడో సాధారణ స్థాయిగల కెప్టెన్. క్రీడాకారుడిగా కూడా అతడిది సాధారణ స్థాయియే. అదృష్టం కొద్దీ టీమిండియా కెప్టెన్సీ లభించింది" అంటూ కామెంట్ చేశారు. ఆ తరువాత ఆ పోస్టు తొలగించినప్పటికీ తన వ్యాఖ్యలను సమర్థించుకునే ప్రయత్నం చేశారు. 'నేను ఎవరినీ బాడీ షేమింగ్ చేయలేదు. క్రీడాకారులు ఫిట్‌గా ఉండాలని మాత్రమే అన్నాను. అతడు బరువు ఎక్కువగా ఉన్నాడని అనిపించింది. అదే విషయాన్ని చెప్పాను" అని ఆమె అన్నారు.

ఈ వ్యాఖ్యలపై బీజేపీ మరింత ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ అధికారిక ప్రతినిధి బాడీ షేమింగ్‌కు దిగారని, ప్రపంచకప్ విజేతను దారుణంగా అవమానించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల హస్తం పార్టీని వీడి బీజేపీలో చేరిన రాధికా ఖేర్ కాంగ్రెస్‌ను తీవ్ర స్థాయిలో విమర్శించారు. క్రీడాకారులను కాంగ్రెస్ దశాబ్దాలుగా అవమాన పరుస్తోందని అన్నారు. ఆశ్రితపక్షపాతం ప్రదర్శించే పార్టీ సొంతంగా పైకెదిగిన క్రీడాకారుడిని విమర్శిస్తుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. రోహిత్ ఇండియాను విజేతగా నిలిపితే రాహుల్ గాంధీ తన పార్టీ నిర్వహణలో తడబడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఉనికికోల్పోకుండా చూసుకోవాలని జైరామ్ రమేశ్‌కు కూడా చురకలంటించారు.మరోవైపు, కాంగ్రెస్ ఈ కాంట్రవర్సీకి దూరం జరిగే ప్రయత్నం చేసింది. "దేశానికి క్రీడాకారులు చేసిన సేవకు కాంగ్రెస్ అత్యున్నత గౌరవం ఇస్తుంది" అని ఆ నేత పవన్ ఖేరా అన్నారు. రోహిత్‌ను విమర్శిస్తూ పెట్టిన పోస్టును తొలగించాలని షామాను వెల్లడించారు.

# కివీస్‌నూ పడగొట్టి.. అజేయంగా నిలిచి..



**దుబాయ్:** చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ వేటలో భారత వన్డే జట్టు అదరగొడుతోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణిస్తూ ప్రత్యర్థుల పనిబడుతున్న రోహిత్ సేన ఆదివారం న్యూజిలాండ్‌ను 44 పరుగుల తేడాతో ఓడించింది. దీంతో గ్రూప్ 'ఎ'లో ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. ఈనెల 4న జరిగే తొలి సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (79), హార్దిక్ పాండ్యా (45), అక్షర్ పటేల్ (42) రాణించారు. హెన్రీ 5 వికెట్లు తీశాడు. ఛేదనలో కివీస్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌటైంది. కేన్ విలియమ్సన్ (81) ఒంటరి పోరాటం చేయగా, శాంట్నర్ (28) చివర్లో ఫర్వాలేదనిపించాడు. పేసర్ హర్షిత్ స్థానంలో జట్టులోకి వచ్చిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (5/42) ఐదు వికెట్లతో భేష్ అనిపించాడు. కుల్దీప్ (2/56)కు రెండు వికెట్లు దక్కాయి. వరుణ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

కేన్ మినహా..: మందకొడిగా మారిన పిచ్‌పై 250 పరుగుల ఛేదన కివీసకు సవాల్‌గా మారింది. కేన్ విలియమ్సన్ మాత్రమే భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. మిగతా బ్యాటర్ల నుంచి అతడికి పెద్దగా సహకారం అందలేదు. నాలుగో ఓవర్‌లోనే ఓపెనర్ రచిన్ (6)ను హార్దిక్ అవుట్ చేశాడు. ఆ తర్వాత కేన్ జాగ్రత్తగా ఆడుతూ ఓపెనర్ యంగ్‌తో రెండో వికెట్‌కు 32, మిచెల్ (17)తో మూడో వికెట్‌కు 44, లాథమ్ (14)తో కలిసి నాలుగో వికెట్‌కు 40 పరుగులు జోడించాడు. ఈక్రమంలో తను అర్ధసెంచరీ కూడా పూర్తి చేశాడు. అయితే మధ్య ఓవర్లలో స్పిన్నర్లు ఆధిపత్యం చూపారు. దీంతో సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతూ వచ్చింది. దీనికితోడు 36వ ఓవర్‌లో హిట్టర్ ఫిలిప్స్ (12), బ్రేస్‌వెల్ (2)లను వరుణ్ అవుట్ చేయడంతో కివీస్ 159/6తో ఒత్తిడిలో పడింది. ఇక ఓపిగ్గా క్రీజులో నిలిచిన విలియమ్సన్ వికెట్‌ను అక్షర్ తీయడంతో ప్రత్యర్థి ఆశలు వదులుకుంది. వరుణ్ టెయిలెండర్ల పనిబట్టడంతో మరో 4.3 ఓవర్లుండగానే మ్యాచ్ ముగిసింది.

శ్రేయాస-అక్షర్ జోడీ నిలకడ: టాస్ కోల్పోయిన భారత్ తొలిసారి బ్యాటింగ్‌కు దిగింది. అయితే పవర్‌ప్లేలోనే ఓపెనర్లు గిల్ (2), రోహిత్ (15), విరాట్ (11) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో శ్రేయాస-అక్షర్ జోడీ ఆదుకోగా.. చివర్లో హార్దిక్ వేగం ఓ మాదిరి స్కోరుకు కారణమైంది. ఫామ్‌లో ఉన్న గిల్‌ను మూడో ఓవర్‌లోనే హెన్రీ ఎల్బీ చేశాడు. రోహిత్, విరాట్ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేరడంతో భారత్ 30/3 స్కోరుతో ఇబ్బందుల్లో పడింది. కానీ శ్రేయాస్ బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. తనకు మరో ఎండ్ నుంచి అక్షర్ అద్భుత సహకారం అందించాడు. పిచ్ నెమ్మదిగా మారడంతో వికెట్‌ను చేజారనీయకుండా ఈ జోడీ 8 ఓవర్లపాటు సింగిల్స్‌కే పరిమితమైంది. 17వ ఓవర్‌లో శ్రేయాస్ షార్ట్ పిచ్ బంతులను హ్యాట్రిక్ ఫోర్లుగా మలిచి స్కోరులో కదలిక తెచ్చాడు. ఆ వెంటనే స్పిన్నర్లు కట్టడి చేయడంతో ఆచితూచి ఆడాల్సి వచ్చింది. దీంతో శ్రేయాస్ 75 బంతుల్లో తన కెరీర్‌లో నెమ్మదైన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అయితే రచిన్ బౌలింగ్‌లో అక్షర్ అవుట్ కావడంతో నాలుగో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే ఓరౌర్కే షార్ట్ పిచ్ బంతికి శ్రేయాస్ క్యాచ్ అవుటయ్యాడు. రాహుల్ (23), జడేజా (16) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగిన వేళ హార్దిక్ డెత్ ఓవర్లలో వేగం చూపాడు. 49వ ఓవర్‌లో వరుసగా 4,4,6తో 15 రన్స్ సమకూరాయి. ఆఖరి ఓవర్‌లో హార్దిక్, షమి (5)లను అవుట్ చేసిన హెన్రీ ఐదు వికెట్లను పూర్తి చేసుకున్నాడు.స్కోరుబోర్డుజిభారత్: రోహిత్ (సి) యంగ్ (బి) జేమిసన్ 15బీ గిల్ (ఎల్బీ) హెన్రీ 2బీ విరాట్ (సి) ఫిలిప్స్ (బి) హెన్రీ 11బీ శ్రేయాస్ (సి) యంగ్ (బి) ఓరౌర్కే 79బీ అక్షర్ (సి) విలియమ్సన్ (బి) రచిన్ 42బీ రాహుల్ (సి) లాథమ్ (బి) శాంట్నర్ 23బీ హార్దిక్ (సి) రచిన్ (బి) హెన్రీ 45బీ జడేజా (సి) విలియమ్సన్ (బి) హెన్రీ 16బీ షమి (సి) ఫిలిప్స్ (బి) హెన్రీ 5బీ కుల్దీప్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 10బీ మొత్తం: 50 ఓవర్లలో 249/9. వికెట్ల పతనం: 1-15, 2-22, 3-30, 4-128, 5-172, 6-182, 7-223, 8-246, 9-249. బౌలింగ్: హెన్రీ 8-0-42-5బీ జేమిసన్ 8-0-31-1బీ ఓరౌర్కే 9-0-47-1బీ శాంట్నర్ 10-1-41-1బీ బ్రేస్‌వెల్ 9-0-56-0బీ రచిన్ 6-0-31-1.న్యూజిలాండ్: యంగ్ (బి) వరుణ్ 22బీ రచిన్ (సి) అక్షర్ (బి) హార్దిక్ 6బీ విలియమ్సన్ (స్టంప్) రాహుల్ (బి) అక్షర్ 81బీ మిచెల్ (ఎల్బీ) కుల్దీప్ 17బీ లాథమ్ (ఎల్బీ) జడేజా 14బీ ఫిలిప్స్ (ఎల్బీ) వరుణ్ 12బీ బ్రేస్‌వెల్ (ఎల్బీ) వరుణ్ 2బీ శాంట్నర్ (బి) వరుణ్ 28బీ హెన్రీ (సి) విరాట్ (బి) వరుణ్ 2బీ జేమిసన్ (నాటౌట్) 9బీ ఓరౌర్కే (బి) కుల్దీప్ 1బీ ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 45.3 ఓవర్లలో 205 ఆలౌట్. వికెట్ల పతనం: 1-17, 2-49, 3-93, 4-133, 5-151, 6-159, 7-169, 8-195, 9-196, 10-205. బౌలింగ్: షమి 4-0-15-0బీ హార్దిక్ 4-0-22-1బీ అక్షర్ 10-0-32-1బీ వరుణ్ 10-0-42-5బీ కుల్దీప్ 9.3-0-56-2బీ 1.

# మళ్లీ నష్టాలే.. 73 వేల దిగువకు పడిపోయి కోలుకున్న సెన్సెక్స్..

శుక్రవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు సోమవారం కూడా అదే బాటలో కొనసాగాయి. లాభాలతో ప్రారంభమై నష్టాల్లోకి వెళ్లిపోయాయి. గత కొన్ని వారాల్లో సెన్సెక్స్ ఏకంగా 12500 పాయింట్లకు పైగా కోల్పోవడం విశేషం. గత శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభాలతో ముగియడంతో సోమవారం దేశీయ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. అయితే ఆ లాభాలు ఎక్కువ సేపు నిలవలేదు. సెన్సెక్స్ ఒక దశలో 72, 800 దిగువకు పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుంది. (%దీబంఅఅవంం చీవషం).శుక్రవారం ముగింపు (73, 198)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 220 పాయింట్లకు పైగా లాభంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత



క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 400 పాయింట్లకు పైగా కోల్పోయి 72, 784 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో కాస్త కోలుకుంది. ముఖ్యంగా చివరి గంటలో కొనుగోళ్లు జరిగాయి. చివరకు సెన్సెక్స్ 112 పాయింట్ల నష్టంతో 73, 085 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఒక దశలో 100 పాయింట్లకు పైగా కోల్పోయి చివరకు 5.4 పాయింట్ల స్వల్ప నష్టంతో 22, 119 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, సుప్రీమ్ ఇండస్ట్రీస్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఆర్ఈసీ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఏంజెల్ వన్, బీఎస్ఈ లిమిటెడ్, ఇండియన్ రెన్యుబుల్ ఎనర్జీ, ఎమ్‌సీఎక్స్ ఇండియా షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 68 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 230 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది.

# ఉద్యోగులకు ఓలా షాకింగ్ న్యూస్.. వెయ్యి మందిపై వేటుకు సిద్ధం..?




ఎలక్ట్రిక్ టూవీలర్ తయారీ సంస్థ ఓలా మరోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. లాభాలను పెంచుకునే క్రమంలో ఓలా మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. గడిచిన కొన్ని త్రైమాసికాల్లో ఓలా సంస్థ వరుసగా నష్టాలనే నమోదు చేస్తోంది. దీంతో నష్ట నివారణ చర్యలో భాగంగా ఓలా యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 1,000 మంది ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాలని యోచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయిప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఈ కోత ఉండనున్నట్లు సమాచారం. దాదాపు ఐదు నెలల్లోనే ఓలా ఎలక్ట్రిక్ రెండోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతోంది.

# సెమీస్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్.. స్వదేశానికి వచ్చేసిన కీలక మెంబర్



ఛాంపియన్స్ ట్రోఫీ - 2025 హోరాహోరీగా జరుగుతున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌లో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో సంచలనాలు నమోదు అవుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహిస్తున్న పాకిస్థాన్ సెమీస్‌కు చేరకుండానే ఇంటి దారి పట్టింది. మరో వైపు ఇంగ్లాండ్ వంటి పటిష్టమైన జట్టును ఓడించి ఆఫ్ఘనిస్తాన్ సంచలనం సృష్టించింది. ఇక టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే ఇంగ్లీష్ టీం తమ పోరాటాన్ని ముగించింది.ఇండియాతో పాటు, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. టీమిండియాతో ఆస్ట్రేలియా తలపడుతుండగా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు పోటీ పడనున్నాయి. మంగ ళవారం టీమిండియా,ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి సెమీ ఫైనల్ జరగనుండగా, బుధవారం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో సెమీ ఫైనల్ జరగనుంది. గెలిచిన జట్లు ఫైనల్లో తలపడనున్నాయి.ఆస్ట్రేలియాపై టీమిండియా గెలిస్తే ఫైనల్ మ్యాచ్ దుబాయ్‌లో జరుగుతుంది.ఒకవేళ ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఓడిపోతే ఫైనల్ మ్యాచ్ పాకిస్థాన్‌లో నిర్వహించనున్నారు.ఇదిలా ఉంటే సెమీ ఫైనల్‌కు ముందు టీమిండియాకు బ్యాడ్ న్యూస్ అందింది. భారత క్రికెట్ జట్టు మేనేజర్ ఆర్.దేవరాజ్ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి మధ్యలోనే తప్పుకున్నారు. ఆదివారం ఆయన తల్లి కమలేశ్వరి మరణించడంతో దేవరాజ్ జట్టును వీడి హైదరాబాద్‌కు వచ్చే శారు. తల్లి అంత్యక్రియల్లో దేవరాజ్ పాల్గొనడానికి దేవరాజ్ ఛాంపియన్స్ ట్రోఫీ మధ్యలోనే స్వదేశానికి వచ్చేశారు.దేవరాజ్ ప్రస్తుతం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్య దర్శిగా కొనసాగుతున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆయన దుబాయ్‌కు వెళ్లడం జరిగింది.

# కేకేఆర్‌కు కొత్త రైడర్



మచ్ అవైటెడ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ 18వ ఎడిషన్ గడువు దగ్గరపడుతోంది. మార్చి 22వ తేదీన తొలి మ్యాచ్ జరుగనుంది. 2024లో ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న కోల్‌కత నైట్ రైడర్స్.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీ కొట్టనుంది. నైట్ రైడర్స్ హోమ్ పిచ్ ఈడెన్ గార్డెన్స్ దీనికి వేదిక.2008 నాటి తొలి సీజన్ తరువాత ఈ రెండు జట్లు తొలి మ్యాచ్‌లో ఎదురుపడటం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మే 20వ తేదీన తొలి క్వాలిఫయర్ ఉంటుంది. 21వ తేదీన ఎలిమినేటర్, 23వ తేదీన రెండో క్వాలిఫయర్ షెడ్యూల్ అయ్యాయి. ఇక 25వ తేదీన ఫైనల్స్ మ్యాచ్ జరుగుతుంది. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్‌కు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదిక.గత ఏడాది ఛాంపియన్‌గా నిలిచిన కేకేఆర్‌లో కీలక మార్పులు చేర్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సీజన్ వరకూ కేప్టెన్‌గా వ్యవహరించిన శ్రేయాస్ అయ్యర్ ఇప్పుడు జట్టులోనే లేడు. ఈ సీజన్‌లో అతను పంజాబ్ కింగ్స్ తరఫున ఆడనున్నాడు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన వేలం పాట సందర్భంగా అతన్ని కొనుగోలు చేసిందా జట్టు ఫ్రాంఛైజీ.26.75 కోట్ల రూపాయలకు శ్రేయాస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకుంది.అతని రాకతో పంజాబ్ కింగ్స్‌కు కేప్టెన్ కొరత తీరిపోయినట్టయింది కేప్టెన్సీ ట్యాగ్ కోసమే అయ్యర్‌ను అంత ధర పెట్టి కొనుగోలు చేసింది. 2024 సీజన్ వరకూ అతను కోల్‌కత నైట్ రైడర్స్‌కు ప్రాతినిథ్యాన్ని వహించాడు. ఈ సీజన్‌లో జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు.అదే ఆశ ఇప్పుడు పంజాబ్ కింగ్స్‌లోనూ ఉంది. కప్‌ను అందుకోవాలనే చిరకాల కోరికను శ్రేయాస్ అయ్యర్ నెరవేర్చగలడని భావించింది. ఇప్పటి దాకా ఐపీఎల్ ఛాంపియన్‌షిప్‌గా నిలవని జట్లల్లో పంజాబ్ కింగ్స్ ఒకటి. 2008 నుంచీ ఇప్పటివరకు ఈ జట్టు ఒక్కసారి కూడా కప్‌ను గెలవలేదు. ఈ సారి ఆ కలను నెరవేర్చుకోవాలనే పట్టుదలతో ఉంది.

# విదర్భ.. మూడోసారి



**నాగ్‌పూర్:** సీజన్ ఆసాంతం అదరగొట్టిన విదర్భ ప్రతిష్ఠాత్మక రంజీట్రోఫీని దక్కించుకుంది. కేరళతో జరిగిన ఫైనల్ ఆదివారం డ్రాగా ముగియగా..మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యంతో విదర్భ జట్టు చాంపియన్‌గా నిలిచింది. మ్యాచ్ మూడోరోజున విదర్భకు 37 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ లభించడంతోనే..టైటిల్ ఎవరిదో దాదాపు ఖరారైంది. మొదటి ఇన్నింగ్స్‌లో 379 రన్స్ చేసిన విదర్భ..కేరళను తొలి ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌట్ చేసింది. ఇక..ఓవర్‌నైట్ స్కోరు 249/4తో ఐదో, చివరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన విదర్భ ఆట నిలిపివేసే సమయానికి 375/9 స్కోరు చేసింది. కిందటి రోజు 132 పరుగులతో ఆడుతున్న కరుణ్ నాయర్ తన స్కోరుకు మరో మూడు పరుగులే జోడించి అవుటయ్యాడు. దర్శన్ నల్‌కండే (51) అజేయ అర్ధ శతకం సాధించాడు.కేరళ స్పిన్నర్ ఆదిత్య సర్వాటే 4 వికెట్లు పడగొట్టాడు. విదర్భ బ్యాటర్ డానిష్ మలేవార్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా, విదర్భకే చెందిన లెఫ్టామ్ స్పిన్నర్ హర్ష్ దూబె (69 వికెట్లు, 476 పరుగులు) 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస'గా నిలిచారు. కాగా, విదర్భ జట్టు రంజీట్రోఫీని గెలవడం ఇది మూడోసారి. 2017-18, 2018-19లో వరుసగా రెండుసార్లు ఆ జట్టు విజేతగా నిలిచింది. గతేడాది ఫైనల్లో ముంబై చేతిలో ఓడిన విదర్భ రన్నర్‌పతో సరిపెట్టుకుంది. ఈసారి విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నీలో విదర్భ రన్నర్‌పగా నిలవడం విశేషం.రూ. 3 కోట్ల రివార్డువిజేతగా నిలిచిన తమ జట్టుకు విదర్భ క్రికెట్ సంఘం రూ. 3 కోట్లు నజరానాగా ప్రకటించింది. టోర్నీలో 69 వికెట్లతో చరిత్ర సృష్టించిన స్పిన్నర్ హర్ష్ దూబేకు అదనంగా రూ. 25 లక్షలు అందజేయనుంది. అలాగే కరుణ్ నాయర్, యశ్ రాథోడ్‌లకు చెరో రూ. 10 లక్షలు ప్రకటించింది.

# ఆమెతో నా తొలి ముద్దు ఎప్పటికి మర్చిపోలేను

## - నాగ చైతన్య

హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంతల బంధం గురించి అందరికి తెలిసిన విషయమే. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట.. కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకోవడం జరిగింది. తెలుగు ఇండస్ట్రీలో సమంత -నాగ చైతన్య జంట బెస్ట్ పెయిర్‌గా నిలుస్తుందని అంతా భావించారు. కానీ వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగ చైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేసుకున్నారు.విడాకులపై నాగ చైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. కానీ సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానులు కోరుకున్నారు.అయితే వీరి విడాకులపై అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి



విమర్శలు చేసుకున్నారు. నాగ చైతన్య మరో అమ్మాయితో రిలేషన్‌లో ఉన్నారనే సమంత విడాకులు తీసుకుందని ఆమె అభిమానులు ఆరోపించగా, నటనకు దూరంగా ఉండాలని నాగ చైతన్య చెప్పినప్పటికీ సమంత వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతోనే ఆమె నుంచి విడిపోయారని చైతన్య అభిమానులు వాదించారు. అయితే నాగ చైతన్య శోభిత ధూళిపాళతో ప్రేమ వ్యవహారం నడిపి, ఆమెను వివాహం చేసుకున్నాడు. సమంత మాత్రం సింగిల్‌గానే ఉన్నారు. విడాకులు తీసుకున్న తర్వాత ఇద్దరూ తమ తమ జీవితాల్లో బిజీగా మారిపోయారు. విడాకులు తీసుకున్న తరువాత ఈ జంట నేరుగా కలిసింది లేదు.ఇదిలా ఉంటే గతంలో నాగ చైతన్య మాట్లాడిన వీడియో ఒకటి ఇప్పుడు వైరల్‌గా మారింది. పెళ్లి తర్వాత నాగ చైతన్య రానా నిర్వహించిన ఓ షోలో పాల్గొన్నారు.ఆ సమయంలో ఆయన తన తొలి ముద్దు అనుభవం గురించి వెల్లడించారు. తొమ్మిదో తరగతిలోనే మొదటి ముద్ద ఇచ్చిన విషయాన్ని నాగ చైతన్య బయటపెట్టారు.“ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది” అని నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓ అభిమాని నాతో మాట్లాడుతూ ..సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పడం కూడా నాకు మర్చిపోలేని జ్ఞాపకమని నాగ చైతన్య తెలిపారు. ఈ ఇంటర్వ్యూ జరిగే సమయానికి నాగ చైతన్య, సమంత కలసే ఉన్నారు. వీరిద్దరు కలిసి నటించిన మొదటి సినిమా ఏ మాయ చేశావేలోనే ఈ జంట ఓ రేంజ్‌లో రెచ్చిపోయారు. ఈ మూవీలో చైతూ, సమంత రొమాన్స్ సీన్లు ఉంటాయి.

# అప్పుడు అన్నారు.. ఇప్పుడు అమలు చేశారు

95 ఏళ్ళుగా ఆస్కార్ అవార్డుల్లో ఈ కేటగిరీలనే ‘బిగ్ ఫైవ్’ భావిస్తూ వస్తున్నారు. అయితే రెండు సంవత్సరాల క్రితం విఖ్యాత హాలీవుడ్ దర్శకులు స్టీవెన్ స్పీల్ బెర్గ్, జేమ్స్ కేమరాన్ వంటివారు ఇకపై ఏ సినిమా అవార్డుల్లోనైనా ‘బిగ్ సెవెన్’ ను పరిగణించాలని పేర్కొన్నారు. సాధారణంగా ఏ సినిమా అవార్డుల్లోనైనా ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్ ప్లే అన్నవే ముందు వరుసను ఆక్రమిస్తూ ఉంటాయి. అందువల్లే 95 ఏళ్ళుగా ఆస్కార్‌అవార్డుల్లో ఈ కేటగిరీలనే ‘బిగ్ ఫైవ్’ భావిస్తూ వస్తున్నారు. అయితే రెండు సంవత్సరాల క్రితం విఖ్యాత హాలీవుడ్ దర్శకులు స్టీవెన్ స్పీల్ బెర్గ్, జేమ్స్ కేమరాన్ వంటివారు ఇకపై ఏ సినిమా అవార్డుల్లోనైనా ‘బిగ్ సెవెన్’ ను పరిగణించాలని పేర్కొన్నారు. ఎందుకంటే ఓ సినిమా రూపకల్పనకు ప్రప్రథమంగా కావలసినది కథ, ఆ తరువాత నిర్మాత, ఆ పై దర్శకుడు. వారికి కావలసిన తగిన నటీనటులు, వారి నటనను తెరకెక్కించే సినిమాటోగ్రఫి ప్రేక్షకులను మెప్పించేలా షూట్ చేసిన సినిమాను పొందుపరిచే ఎడిటింగ్ కూడా అత్యంత అవసరమని దిగ్దర్శకులు భావించారు. అప్పటి నుంచీ ‘బిగ్ సెవెన్’అనే పదం విశేషంగా వినిపిస్తోంది. అంతకు ముందు ‘బిగ్ ఫైవ్’కే పరిమితమైన మాట, గత యేడాది నుండి సినిమాటోగ్రఫి, ఎడిటింగ్ విభాగాలను కూడా జత చేసుకొని ‘బిగ్ సెవెన్’ మారింది. అంతేకాదు అమెరికాలోని అత్యధికులకు ‘నంబర్ సెవెన్’ అన్నది లక్కీ నంబర్. దేవుడు సృష్టి ఆరంభంలోనే



ఏడు రోజులను నిర్ధారించినందువల్ల ‘ఏడు’ అన్నది లక్కీ నంబర్ గా భావిస్తారు. అది మతపరమైన విశ్వాసం కాగా, జార్జి మిల్లర్ అనే మానసిక వైద్యనిపుణుడు మనిషి మస్తిష్కం ఏకకాలంలో ఏడు విషయాలను గుర్తు పెట్టుకోగలదని నిర్ధారించారు. అమెరికాలోనే కాకుండా ప్రపంచంలోని అత్యధిక దేశాలలో ‘ఏడో’ నంబర్ కు ఎంతో ప్రాధాన్యముంది. మన భారతీయులకు కూడా ‘సప్త’ అన్నది ఎంతో ప్రధానమైనది. అంత ప్రాముఖ్యం ఉన్న ఏడో నంబర్ ఈ సారి ఆస్కార్ అవార్డ్స్ లో ‘బిగ్ సెవెన్’గా ఏడు కేటగిరీలను పేర్కొన్నారు. అంతకు ముందు బిగ్ ఫైవ్ గా ప్రాచుర్యంలో ఉన్న “బెస్ట్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రెస్, బెస్ట్ స్క్రీన్ ప్లే”తో పాటు ఈ సారి “బెస్ట్ సినిమాటోగ్రఫి, బెస్ట్ ఎడిటింగ్” ను కూడా కలిపి ‘బిగ్ సెవెన్’ అంటున్నారు.మరి 97వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో ‘బిగ్ సెవెన్’గా నిలచిన విజేతలెవరో చూద్దాం! ఈ సారి బెస్ట్ పిక్చర్ గా షాన్ బేకర్ తెరకెక్కించిన ‘అనోరా’ చిత్రం నిలచింది. ఆ సినిమా దర్శకుడు షాన్ బేకర్ బెస్ట్ డైరెక్టర్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఇక అదే చిత్రంలో నటించిన మిక్కీ మేడిసన్ బెస్ట్ యాక్ట్రెస్ గా ఆస్కార్ ను అందుకున్నారు. బెస్ట్ స్క్రీన్ ప్లే (ఒరిజినల్) విభాగంలోనూ ‘అనోరా’ సినిమా ద్వారా షాన్ బేకర్ నిలిచారు. మరింత విశేషంగా ‘అనోరా’ సినిమాతోనే షాన్ బేకర్ బెస్ట్ ఎడిటర్ గానూ గెలిచారు. ఇలా ‘బిగ్ సెవెన్’లో ‘అనోరా’ సినిమాయే ఐదు అవార్డులు సొంతం చేసుకోవడం 97వ ఆస్కార్ వేడుకలో ఓ విశేషంగా నిలచింది. ఇక బెస్ట్ యాక్టర్ గా ‘ద బ్రూటలిస్ట్’లో నటించిన ఆడ్రియెన్ బ్రాడీ, బెస్ట్ సినిమాటోగ్రాఫర్ గా ‘ద బ్రూటలిస్ట్’కు పనిచేసిన లోల్ క్రాలే విజేతలుగా నిలిచారు. అయితే బెస్ట్ అడాప్టెడ్ స్క్రీన్ ప్లే విభాగంలో ‘కాన్ క్లేవ్’ సినిమాద్వారా పీటర్ స్ట్రాఘన్ ఎన్నికయ్యారు.

## అప్పుడు వాల్ట్ డిస్నీ.. ఇప్పుడు షాన్ బేకర్ సరికొత్త రికార్డు

ఎన్ని సినిమా అవార్డులు ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని అలరిస్తున్నా - ఆస్కార్ అవార్డ్స్‌అం దించే కిక్కే వేరని చెప్పాలా! వరల్డ్ వైడ్ సినీ ఫ్యాన్స్ ను ఈ సారి జరిగిన 97వ ఆస్కార్ వేడుకలు కూడా అలాగే అలరించాయి. ఇందులో చిత్ర విచిత్రాలు జరిగాయి. 13 నామినేషన్స్ పొందిన నాన్- ఇంగ్లిష్ మూవీగా రికార్డ్ క్రియేట్ చేసిన ఫ్రెంచ్ మూవీ ‘ఎమిలియా పెరేజ్’ కేవలం రెండు అవార్డులతో సంతృప్తి చెందాల్సి వచ్చింది. ఈ సినిమా ఉత్తమ చిత్రం, ఉత్తమ అంతర్జాతీయ చిత్రం రెండు విభాగాల్లోనూ నామినేషన్స్ పొందింది. అందువల్ల బెస్ట్ ఇంటర్నేషనల్ పిక్చర్ అవార్డును కైవసం చేసుకుంటుందని పలువురు భావించారు. అయితే కేవలం ఉత్తమ సహాయనటి, ఉత్తమ సంగీతం (ఒరిజినల్ సాంగ్)తో సరిపుచ్చుకోవలసి వచ్చింది. ఉత్తమ నటుడు ఆడ్రియెన్ బ్రాడీ తన కెరీర్ లో రెండు సార్లు బెస్ట్ యాక్టర్ గా నామినేషన్ పొందారు. రెండు సార్లూ విజేతగా నిలవడం విశేషం! ఇక ‘అనోరా’ సినిమాతో బెస్ట్ డైరెక్టర్ గా నిలచిన షాన్ బేకర్ ఓ సరికొత్త రికార్డును సృష్టించారు.షాన్ బేకర్ తన కెరీర్ లో మొట్టమొదటిసారి ‘అనోరా’ చిత్రంతో నాలుగు అకాడమీ నామినేషన్స్ సంపాదించారు. ఆ నాలుగు అవార్డులను సొంతం చేసుకోవడం విశేషం! అంతేకాదు ఆస్కార్ అవార్డుల వేడుకలో ఒకేసారి ఒకే సినిమాతో నాలుగు అవార్డులు దక్కించుకున్న ఏకైక వ్యక్తిగానూ నిలిచారు షాన్ బేకర్. ‘అనోరా’ సినిమా ద్వారా బెస్ట్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్ ప్లే రైటర్, బెస్ట్ ఎడిటర్ అవార్డులను షాన్ సొంతం చేసుకున్నారు. గతంలో వాల్ట్ డిస్నీ 1953 సంవత్సరంలో ఒకే వేడుకలో నాలుగు అవార్డులు సొంతం చేసుకున్నారు. అయితే వాల్ట్ వేర్వేరు సినిమాల ద్వారా నాలుగు ఆస్కార్లు అందుకోవడం గమనార్హం! అప్పట్లో బెస్ట్ యానిమేషన్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్, బెస్ట్ టూ రీల్ షార్ట్ - విభాగాల్లో వాల్ట్ డిస్నీ నాలుగు ఆస్కార్లను సొంతం చేసుకున్నారు.



షాన్ బేకర్ ఒకే సినిమా ‘అనోరా’తోనే అందునా నాలుగు ప్రధాన విభాగాల్లో విజేతగా నిలవడమన్నది విశేషాలకే విశేషం! అలా 97వ ఆస్కార్ వేడుకల్లో షాన్ బేకర్ ఓ అరుదైన చరిత్రను లిఖించారు.

# నటీనటుల తీరు మారకపోతే.. ఎలా సరిచేయాలో తెలుసు..

నేషనల్ క్రష్ రష్మికపై కర్ణాటకలోని మండ్యాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ ఫైర్ అయ్యారు, ఆమె తీరును విమర్శిస్తూ తాజాగా జరిగిన ప్రెస్‌మీట్‌లో పలు వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఆమె అంగీకరించలేదని ఆరోపించారు. ఆమెకు సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. కెరీర్‌ను ఇచ్చిన ఇండస్ట్రీని గౌరవించడం ఆమె తెలుసుకోవాలని ఆయన అన్నారు. “కిరిక్ పార్టీ’ సినిమాతో కెరీర్ ప్రారంభించారు నటి రష్మిక. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరు కావాలని కోరుతూ గతేడాది మేము ఎన్నోసార్లు ఆమెను సంప్రదించాం. ఆమె రానని.. కర్ణాటక వచ్చేంత సమయం తనకు లేదని చెప్పింది. అంతేకాకుండా, మా ఇల్లు హైదరాబాద్‌లో ఉంది. కర్ణాటక ఎక్కడో నాకు తెలియదు అన్నట్లు ఆమె మాట్లాడింది. నాకు తెలిసిన మరి కొంత మంది కూడా సుమారు పది సార్లు ఆమెను కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. కానీ ఆమె మాత్రం సుముఖత



వ్యక్తం చేయలేదు. కన్నడ చిత్ర పరిశ్రమ భాష పట్ల ఆమె అగౌరవంగా వ్యవహరిస్తున్నారు. ఆమెకు సరైన పాఠం నేర్పించాల్సిన అవసరం లేదా?” అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.బెంగళూరు వేదికగా జరుగుతోన్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవ ప్రారంభోత్సవం కార్యక్రమంలో నటీనటులు పాల్గొనకపోవడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. “నటీనటులు దర్శక నిర్మాతలు ఒకే తాటి మీదకు రావాలి. రాష్ట్రంలో జరిగిన కీలక కార్యక్రమాల్లో పాల్గొనాలి. అలా కానిపక్షంలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం వల్ల ప్రయోజనం ఏమిటి? సినిమా పరిశ్రమకు ప్రభుత్వ మద్దతు కూడా ఎంతో అవసరం అని అందరూ గుర్తుంచుకోవాలి” అని వ్యాఖ్యలు చేశారు. నటీనటుల తీరు మారకపోతే వారిని ఏ విధంగా సరిచేయాలో కూడా తనకు ముఖ్యమంత్రి.

# మికా సింగ్‌కు బిపాసా కౌంటర్.. వార్ తగ్గలేదు..

బాలీవుడ్ నటి బిపాసా బసు ఆమె భర్త కరణ్ సింగ్ గ్రోవర్‌పై సింగర్ మికా సింగ్ ఇప్పటికే ఎన్నోసార్లు కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే! ఈ దంపతుల వల్ల తాను ఆర్థికంగా ఎంతో నష్టపోయానని పలు ఇంటర్వ్యూల్లో ఆవేదన వ్యక్తం చేసిన ఆయన మరోసారి బిపాసాపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో బిపాసా బసు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. విషపూరితమైన వ్యక్తులకు దూరంగా ఉండాలని ఆమె పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.



“విషపూరితమైన స్వభావం కలిగిన వ్యక్తులు అల్లర్లు సృష్టిస్తారు. తప్పు ఏదైనా సరే నిందలు మాత్రం ఎదుటి వ్యక్తుల మీదే వేస్తారు. వారు చేసిన తప్పులకు బాధ్యత మాత్రం వహించరు. అలాంటి వ్యక్తులకు ఎప్పుడూ దూరంగా ఉండాలి. ఆ భగవంతుడి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి” అని రాసి ఉన్న ఒక సందేశాత్మక పోస్ట్‌ను బిపాసా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో షేర్ చేశారు. సింగర్ మికా సింగ్ కోసమే ఆమె ఈ కౌంటర్ ఇచ్చారని నెటిజన్లు భావిస్తున్నారు.వీరి మధ్య గొడవేంటంటే..బిపాసా బసు, ఆమె భర్త కరణ్ సింగ్ గ్రోవర్ నటించిన ‘డేంజరస్’ వెబ్ సిరీస్‌కు మికా సింగ్ నిర్మాతగా వ్యవహరించారు. ఆ సిరీస్ షూట్ కోసం లండన్‌కు వెళ్లినప్పుడు బిపాసా దంపతులు నాటకాలు ఆడారని, షూట్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపించేవారు కాదని ఆయన ఆరోపించారు. వారి వల్లనే రూ.4 కోట్ల బడ్జెట్ కాస్త రూ.14 కోట్లు అయిందన్నారు. వారి ప్రవర్తన చూశాక నిర్మాతగా మారినందుకు ఎంతో బాధపడ్డానని మికా సింగ్ చెప్పారు. వాళ్లు నాకు చేసిన అన్యాయం పోయింది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ఎన్టీఆర్ ‘డ్రాగన్’ అంచనాలు మీ ఇష్టం..




ఎన్టీఆర్‌ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో భారీ బడ్జెట్‌తో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. దీనికి ‘డ్రాగన్’ అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇటీవల హైదరాబాద్‌లో 3000 మంది ఆర్టిస్ట్‌లతో షూటింగ్ మొదలుపెట్టారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన యలమంచిలి రవి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దర్శకుడు ఈ చిత్రం కోసం యునీక్ స్క్రిప్ట్ రెడీ చేశారని రవి చెప్పారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఎంత కలెక్ట్ చేస్తుంది అనడానికి స్కై ఈజ్ ద లిమిట్ అని చెప్పి సినిమాపై అంచనాలు పెంచేశారు.“ఇంటర్‌నేషనల్ స్థాయి కథ ఇది. మీరు ఎంతైనా ఊహించుకోండి. ఎన్ని అంచనాలైనా పెట్టుకోవచ్చు. అనుకున్న సమాయానికి సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం” అని రవి శంకర్ అన్నారు. ప్రశాంత్ నీల్ తారక్ కాంబో అనగానే సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇప్పుడు రవి శంకర్ చేసిన వ్యాఖ్యలతో సినిమాపై అంచనాలు రెట్టింపు చేశారు. ఇందులో తారక్ సరసన రుక్మిణీ వసంత్ నటించనుంది.

# గుడ్ న్యూస్ చెప్పిన కీర్తి సురేశ్.. పెళ్లైన మూడు నెలలకే





హీరోయిన్ కీర్తి సురేశ్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనీనే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేశ్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్.పెళ్లికి కొద్ది రోజుల ముందు కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనీతో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది.మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేశ్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేశ్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేశ్, తర్వాత తన భర్త ఆంటోనీ సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేశ్ భర్తకు లిప్ లాక్ ఇచ్చింది.“స్మగ్లర్లు, దేశద్రోహులు హీరోలా?: వెంకయ్యనాయుడు”పెళ్లైన వెంటనే ‘బేబీ జాన్’ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఈ సినిమాతో కీర్తి సురేశ్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో బాలీవుడ్ ఎంట్రీ కీర్తికి నిరాశనే మిగిల్చింది. ఇక ‘బేబీ జాన్’ ప్రమోషన్స అనంతరం కీర్తి తన భర్తతో కలిసి హానీమూన్‌కు వెళ్లింది. దీనికి సంబంధించిన ఫొటోలను కీర్తి సురేశ్ తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. హానీమూన్ పీరియడ్ పూర్తి కాగానే తన తర్వాత సినిమాలపై కీర్తి ఫోకస్ పెట్టింది.కీర్తి సురేశ్ ప్రస్తుతం రివాల్వర్ రీటా,కన్నివేది, సినిమాలు చేస్తోంది. తాజాగా కీర్తి అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పింది. తన తర్వాత సినిమాకు ఈ భామ ఓకే చెప్పింది. కోలీవుడ్ యంగ్ హీరో అశోక్ సెల్వన్‌కు జంటగా నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656